THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 177 | హైద్రాబాదు సోమవారం 5 జులై 1965 | 4 పేజీలు 7 పైసలు | స్థాపితం 1926 రి. నెం H 92

100487

ప్రాంతీయ భాషా పత్రికలపట్ల నిర్లక్ష్యం

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం నిరసన

హైదరాబాద్, జులై 4: కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇతర కేంద్ర స్థాయి కార్పొరేషన్‌లు ప్రతిభాగోష్ఠికి ఇతరసమ్మేళనాలకు స్థానిక ప్రాంతీయభాషా పత్రికలను నిర్లక్ష్యంచేస్తున్న వైఖరికి విచారం వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం నేడు ఒక తీర్మానం చేసింది. పి. ఐ. బి., రాష్ట్ర సమాచార శాఖలవద్ద ఉండే గుర్తింపబడిన విలేఖరులు, ఇతర ప్రతిభా రచయితల జాబితాలను పాటించడం అవసరమని తీర్మానంలో పేర్కొన బడింది. రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటి మృతికి సంతాప తీర్మానము కావించారు. సెప్టెంబరు 8 నుండి 12 వరకు నగరంలో జరిగే వర్కింగు జర్నలిస్టుల ఫెడరేషన్ వార్షిక సమావేశానికై శ్రీ పి. నాగేశ్వరరావు అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

కచ్ ఒప్పందంమీద సుప్రీంకోర్టులో రిట్

జనసంఘ నిరసన సమావేశంలో వెల్లడి

హైదరాబాద్ జులై 4

కచ్ బాడువ ప్రాంతాన్ని గురించిన ఒప్పందాన్ని అమలు పరచకుండా కేంద్రాన్ని నిరోధించాలని కోరుతూ తాను సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేస్తానని ఆంధ్రప్రదేశ్ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నేడిక్కడ బహిరంగసభలో ప్రకటించారు కచ్ ఒప్పందాన్ని నిరసిస్తూ అంతకుమునుపు నగర వీధులలో ఊరేగింపు జరిగింది. డా॥ ఎల్. వి. ఎస్. శర్మ సమావేశానికి అధ్యక్షత వహించారు రాష్ట్ర జనసంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ టి ఎం. శాకూర్ కూడా ప్రసంగించారు.

కాశ్మీర్ పైసంప్రదింపులిక అనవసరం

శ్రీ నందాకు కాశ్మీరీయుల అభిప్రాయ వివరణ: సందిగ్ధతలన్నీ పోనాడాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, జులై 4

కాశ్మీర్‌లో నూతనముగా ఏర్పాటైన జాతీయ కాంగ్రెసు శాఖలో కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్‌సంస్థ విలీనీకరణ పూర్తి అయిందని కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ విలేఖరులగోష్ఠిలో తెలిపారు.

మూడుదినాలు శ్రీనగర్ మకాం అనంతరం నిన్నసాయంత్రం శ్రీనందా ఢిల్లీ చేరారు.

కాశ్మీర్‌లో కాంగ్రెసు సంస్థ ఇప్పుడు బలముగాఉందనీ ఐక్యంగా కూడా వ్యవస్థీకృతమై ఉందనీ అక్కడి జాతీయ వ్యతిరేక ధోరణులనుగాని కొందరువ్యక్తులు కాంచే రభసనుగాని ఎదుర్కొనడానికి అది శక్తిమంతంగా ఉందనీ శ్రీ నందా వివరించారు.

ఇక వేర్పేరు ముఖాలుండరాదని తాను కాశ్మీర్ కాంగ్రెసు కమిటీకి తెలియజేశానని శ్రీనందా అన్నారు. పూర్తిగా రాజకీయాలనుండి విరమించుకున్నట్లు బక్షి గులామహ్మద్ తనకు స్పష్టంచేశాడనికూడా కేంద్ర హోంమంత్రి తెలియజేశారు.

శ్రీనందా తన శ్రీనగర్ మకాం సందర్భంగా 8వేల అడుగుల ఎత్తునగల యూరీ సరిహద్దు ప్రదేశాలను సందర్శించి అక్కడి జవానులతో ముచ్చటించారు. ఎట్టిభద్రతా దళాలూ లేకుండానే శ్రీనందా శ్రీనగర్ చుట్టుపట్ల అనేక గ్రామాలకు వెళ్ళి హఠాత్తు పర్యటనలు చేసివచ్చారుకూడా. అక్కడ ఎల్లరూ తనను చూడగానే "అజాద్ హిందూస్థాన్ జిందాబాద్" నినాదాలతో స్వాగతమిచ్చారన్నారు. అక్కడి ప్రజలతో శ్రీనందా చర్చించి వారి అభిప్రాయాలు కనుగొన్నారు. కాశ్మీర్ సమస్యపై ఇక సంప్రదింపుల అవశ్యకత ఏమాత్రం లేదనే వారు శ్రీనందాకు తెలియజేశారు కాశ్మీర్ భవిష్యత్తును గురించిన సందిగ్ధతలన్నీ పోనాడాలనే వారంతా అభిప్రాయపడుతున్నారని శ్రీ నందా అన్నారు.

కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిస్థితి పట్ల శ్రీ నందా సంతృప్తి వెల్లడించారు. శ్రీనందా మరోమారుకాశ్మీర్ వెళ్ళి ఈసారి జమ్ము, లడక్ ప్రాంతాల్లో పర్యటిస్తారు.



67వ సంవత్సరం ప్రవేశించిన కేంద్ర హోం మంత్రి శ్రీ నందా

శ్రీ నందా 67వ జన్మదినం

కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు నేడు 67వ సంవత్సరం ప్రవేశించింది. నేడాయన మకరిని శేయోభిలాషులు, స్నేహితులు పలువురు శుభాభినందనలు తెలిపారు. ప్రధాని శ్రీ లాల్‌బహాదర్ శాస్త్రి కూడా నేడు ఆయన గృహానికివెళ్ళి అభినందించారు.

పైలిసైట్ ఫ్రంట్ సమావేశము

షేకబ్దుల్లా అనుకూల పైలిసైట్ ఫ్రంట్ నిన్న శ్రీనగర్‌లో సమావేశమయి కాశ్మీర్ ప్రజల అభిలాష ప్రకారము కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అటంకాలు తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. స్వప్రయోజన పరత్వంతో కండ్లు తైర్లుక్రమ్మినవారి మాటలకులొంగి ప్రభుత్వము షేకబ్దుల్లామీదచర్యతీసుకున్నట్లు ఈ ఫ్రంట్ వారు ఒక తీర్మానం చేశారు. కాశ్మీర్ ప్రజలంతా వారిఅండనే ఉన్నట్లు షేకబ్దుల్లాకు, మిర్జాఅఫజల్ బేగ్‌కు ఇంకా నిర్బంధంలోఉన్న కార్యకర్తలకు తోడిఇస్తూ మరో తీర్మానము చేశారు. స్వయం నిర్ణయాధికారము సాధించబడేవరకూ తాము విశ్రమించక ఎట్టి త్యాగమైనా చేస్తామని వీరు పేర్కొన్నారు.

కచ్ బాడువప్రాంత ఒప్పందము మిగతా సమస్యల పరిష్కారానికి కూడా దారితీయాలని పైలిసైట్ ఫ్రంటు ఆశించింది. పవిత్ర కేశాన్ని అపహరించినవ్యక్తి ఆచూకీ తీయడములో నిర్లక్ష్యం చూపుతున్నందుకు కాశ్మీర్ ప్రభుత్వాన్ని ఈ ఫ్రంట్ విమర్శించి ది.

నగరంలో ప్రధాని శ్రీ శాస్త్రి కార్యక్రమం

పాచీనపత్రిరక్షణశాఖ నూతన భవనాలకు ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 4

రాష్ట్రప్రభుత్వ ప్రాచీన పత్రిరక్షణ శాఖ నూతన భవనాలకు ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణ ప్రాంతములో భారత ప్రధాని శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ శాస్త్రి ప్రత్యేక విమానములో ఢిల్లీనుండి 6వ తేదీ ఉదయము 11-15 లకు హైదరాబాదు వస్తారు. విమానాశ్రయం నుండి ఆయన రాజభవన్‌కు వెళ్ళి అరగంట విశ్రాంతి తీసుకొని రాష్ట్రపతినిలయానికివెళ్తారు. ప్రధాని అక్కడ రాష్ట్రపతితోకలిసి విందారగిస్తారు. సాయంత్రం ప్రాచీనపత్రిరక్షణ శాఖ భవనాలకు ప్రారంభోత్సవము జరుపుతారు.

నగరములో ప్రధాని కార్యక్రమాన్ని నేడు పత్రికలవారికి తెలియజేస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 7వ తేదీ ఉదయము ప్రధాని తిరిగి ఢిల్లీకి వెళ్ళుతారని చెప్పారు.

జూన్ 21నుండి హైదరాబాదులో మకాంచేసిఉన్న రాష్ట్రపతిని చూడడానికి ప్రధాని వస్తున్నారు. విదేశీ పర్యటన నుండి తిరిగివచ్చినతర్వాత ప్రధాని రాష్ట్రపతిని కలువడం ఇదే ప్రథమ పర్యాయం కాగలదు.

జపాన్‌లో కుంభవృష్టికి 20 మంది మృతి

టోకియో, జులై 4

మొన్నరాత్రి నిన్న ఉదయము కియాలూ ప్రాంతంలో కురిసిన కుంభవృష్టి ఫలితముగా 18 మంది చనిపోయారు, మరో ఇరువురు కానరాలేదు. ఇంకా20మందికి గాయాలు తగిలాయి. 52 ఇళ్లు ధ్వంసమయ్యాయి.

ఈయేడు వరి ఉత్పత్తి 38.73 మి. టన్నులు

న్యూఢిల్లీ, జులై 4

1964-65 సంవత్సరానికి దేశం మొత్తంమీద వరి ఉత్పత్తి కిందటేటికన్న 5 శాతము - అంటె 1.84 మిలియన్ టన్నులు- అధికముగా సాధించబడినట్లు కేంద్రాహార వ్యవసాయశాఖ అర్థగణాంక విభాగము వెల్లడించిన తుది అంచనాల్నిబట్టి తెలుస్తున్నది.

వరిసేద్యంకింద అధికమైన భూమి 1.12 మిలియన్ ఎకరాలు లేదా 1.8 శాతము. వర్తమాన సంవత్సరములో వరిసాగు చేయబడిన భూమి విస్తీర్ణం 69 148 మిలియన్ ఎకరాలని ఉత్పత్తి 83.78 మిలియన్ టన్నులనీ అంచనా వేయబడి ది కూడా.

మొదటి సారిగా ఈ అంచనాలలో గోవా, పుదుచ్చేరి, నేఫా ప్రాంతాలలో సేద్యాన్ని గురించిన లెక్కలుకూడా చేర్చబడ్డాయి. ఈ ప్రాంతాలలో మొత్తము 180200 టన్నుల బియ్యం ఉత్పత్తి అయింది.

వరిసేద్యము విస్తరించిన ప్రదేశాలు పశ్చిమ బెంగాల్, యు. పి, అస్సాం, పంజాబ్, మధ్యప్రదేశ్‌లలోఉన్నాయి. వరదలు, కుంభవృష్టివల్ల ఆంధ్రప్రదేశులో ఉత్పత్తి దెబ్బ తిన్నది.

ఈయేడాది 8.7 మిలియన్ టన్నుల చొప్పున ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, మైసూరు, మద్రాసు, పంజాబ్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌లలో బియ్యము ఉత్పత్తి పెరిగినట్లు! అంచనాలవల్ల తెలుస్తున్నది.

సైనిక నియంతృత్వ స్థాపనోద్దేశం లేదు

అల్జీరియా నూతన విప్లవమండలి నాయకుని ప్రకటన

కైరో, జులై 4

అల్జీరియాలో సైనిక నియంతృత్వ పాలనను ప్రవేశపెట్టాలన్న ఉద్దేశం తన కేమాత్రం లేదని నూతన విప్లవ మండలి నాయకుడు కర్నల్ హౌరీ బౌమెదైన్ ఈజిప్టు పత్రిక "అక్బర్" విలేఖరితో మాట్లాడుతూ స్పష్ట పరిచాడు.

అల్జీరియాకు అవసరమైన సోషలిజాన్ని అల్జీరియా ప్రజల జీవన విధానానికి ఉద్యమానికి మతానికి అనుభవానికి అనువుగా వ్యవస్థీకరించడానికి నూతన ప్రభుత్వం పనిచేస్తుందనీ మునుపు బెన్ బెల్లాకు అవసరమైనట్లే ఈపునర్నిర్మాణానికై మనుషుల మార్పు అవసరమనీ కర్నల్ బౌమెదైన్ అన్నాడు.

అల్జీరియా నూతన ప్రభుత్వము అరబ్ రాజ్యాలపట్ల ప్రత్యేకాభిమానం చూపుతూ ప్రాచ్యపాశ్చాత్య రాజ్యాలతో ఆలీన విధానం పాటిస్తుందని అతడు వెల్లడించాడు.

జూపార్క్‌లో తెల్లపులి

త్వరలో తెప్పింపబడుతున్నట్లు మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 4

నెహ్రూ జూలాజికల్ పార్కుకు త్వరలోనే తెల్లపులి, మరికొన్ని కొత్త మృగాలు మైసూరు, మద్రాసు, ఢిల్లీల నుండి తెప్పింపబడు తాయనీ మీరాలం చెరువు మధ్య గల చిన్న దీవులపై 2లక్షల వ్యయముతో చిన్న చిన్న కాటేజీలు నిర్మింపబడు తాయనీ నేడు రాష్ట్ర వ్యవసాయ అటవీశాఖల మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తెలియబరిచారు.

నెహ్రూ జూలాజికల్ పార్కులో ఈసాయంత్రం 16వ వనమహోత్సవం సందర్భంగా జరిగిన సభకు శ్రీ బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు. విదేశాలనుండి కూడా కొత్త కొత్త రకాల మృగాల్ని జూకు తెప్పించాలని ఉంది గాని తగినంత విదేశీ మారక ద్రవ్యం లభించడంలేదని ఆయన చెప్పారు. మీరాలం చెరువు మధ్యలో నిర్మింపబడే కాటేజీలు స్వల్పకాలానికి ప్రజలకు కిరాయికి వ్యవడుతాయన్నారు.

రాష్ట్రసహకారమంత్రి శ్రీ తోట రామస్వామి వనమహోత్సవాన్ని ప్రారంభిస్తూ మొక్కలు నాటితే చాలదనీ వాటి అభివృద్ధి పెంపకము పట్ల కూడా శ్రద్ధ వహించాలనీ కోరారు. రాష్ట్ర ఎక్సయిజు,సాంస్కృతిక శాఖలమంత్రి శ్రీ ఎం. అర్. అప్పారావు పెవిలియన్‌కు ప్రారంభోత్సవము జరుపుతూ విదేశీయులు మన ప్రాకృతులపట్ల కన్నుమన అడవులు, వన్య మృగాలపట్ల ఎక్కువ కుతూహలం చూపుతారనీ, రైల్వే మార్గాల వెంబడి వనాలను పెంచవచ్చునని అన్నారు. శ్రీ బలరామిరెడ్డి విడీ వర్తకులవల్ల అడవులకు ఎంతో నష్టం వాటిల్లుతున్నదన్నారు.

అటవీ సంరక్షణాధికారి శ్రీ పి. ఎస్. రావు స్వాగతము చెప్పారు. డిప్యూటీ చీఫ్ కన్సర్వేటర్ ముజహరుద్దీన్ అహ్మద్ దన్యవాదాలర్పించారు.

ముగ్గురు మంత్రులూ మొక్కలు నాటారు.

వీట్నాం యుద్ధం:

మరోసారి బాంబింగ్ ఆపినా నిష్ఫలమట

నాల్గున్నర సంవత్సరాలు ఓపిక పట్టిన తర్వాత అమెరికా ఈ పద్ధతి అవలంబించినదని రస్క్

వాషింగ్‌టన్, జులై 4

"వీట్నాం వ్యవహారములో ఇప్పుడప్పుడే శాంతి వాతావరణము సాధ్యపడుతుందనుకొనే వీలులేదు. మున్ముందు మరింత గడ్డు దినాలు రావచ్చు. గడచిన మే నెలలో అమెరికా బాంబింగును ఆపుదల చేసేముందు కమ్యూనిస్టు వర్గాలకు చెబితే వారిచ్చిన జవాబు ఘోరముగా ఉంది. అందువల్ల మరోసారి అమెరికా బాంబు ప్రయోగాలు ఆపినా ప్రయోజనము ఉండబోదు" అని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నేడొక ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

దక్షిణాన్ని, ఉత్తర వీట్నాంగాని శాంతియుత సంప్రదింపులకు సుముఖముగా ఉంటాయని ఏమాత్రమునమ్మే పరిస్థితి లేదనీ చర్చలకు అమెరికా సిద్ధమేగాని చివరకు అచర్చలకు హాజరయ్యేది ఒక్క అమెరికాయే అవుతుందనీ అందువల్ల వీట్నాంశాంతి సుదూర విషయమనీ రస్క్ వివరించాడు.

అన్ని పరిష్కారమార్గాలూ పూర్తిగా వినియోగము కావడానికి అనువుగా నాలుగున్నర సంవత్సరాలు వేచి ఉండి ఆతరువాతనే అమెరికా బాంబు ప్రయోగాలకు పూనుకొన్నదని రస్క్ మరో ప్రశ్నకు జవాబు ఇచ్చాడు.

వీట్నాం యుద్ధానికి పాశ్చాత్య దేశాల సంబంధాలకూ చేరుగా ప్రమేయము ఉంటుందనీ వీట్నాంలో అమెరికా ఈ విధానము అవలంబించకపోతే చిన్న రాజ్యాల పరిస్థితి ప్రమాదకరముగా విధ్వంసాత్మకముగా తయారవుతుందనీ రస్క్ అన్నాడు. వీట్నాంను గెరిల్లాలో దక్షిణ వీట్నామీయులకన్న అతలాది ఉత్తర వీట్నాంవారే వున్నారనీ కాబట్టి చర్చల్లో ఉత్తర వీట్నాం ప్రధానమనీ అదివీట్నాంను వారిని మరెవరికైనా తన ప్రతినిధివర్గములో తెచ్చుకోవచ్చునని కూడా రస్క్ అన్నాడు.

ఖిలాయ్‌లో దుక్క ఇనుము గుట్టలు!

రాయిపూర్, జులై 4

ఖిలాయ్ ఉక్కు కర్మాగారములో తయారైన దుక్క ఇనుమును తెప్పించుకొనేవారు లేక అదుక్క ఇనుము అక్కడే గుట్టలుపడి ఉంటున్నదట. పొరుగు దేశాలకు దుక్క ఇనుము దొరకడము లేదన్న ఫిర్యాదులు ఉంటున్నప్పటికీ ఖిలాయ్ కర్మాగారమునుండి దుక్క ఇనుము పంపించవలసిందని ఎవరూ కోరడము లేదని ఒక అధికారి తెలిపారు. దుక్క ఇనుము కొంత ఉక్కు ఉత్పత్తికే వాడబడుతున్నదట.

అర్థర్లు రాకపోయినా దుక్క ఇనుము ఉత్పత్తి మాత్రము తగ్గించే ప్రతిపాదనలేదని ఆ అధికారి అన్నారు.

మూడు దేశాలమధ్య పత్ర వ్యవహారాన్ని ప్రకటించాలి

కచ్ ఒప్పందం గురించి శ్రీ వాజపేయీ అభ్యర్థన

న్యూఢిల్లీ, జులై 4

కచ్ బాడువ ప్రాంతము గురించిన ఒప్పందానికి సంబంధించి ఇండియా, పాకిస్తాన్, బ్రిటనుల మధ్య జరిగిన మొత్తము పత్ర వ్యవహారాన్ని ప్రకటించవలసిందిగా పార్లమెంటులోని జనసంఘపార్టీ నాయకుడు శ్రీ ఎ.బి. వాజపేయీ నేడు భారతప్రభుత్వాన్ని కోరారు.

ఒప్పంద వ్యతిరేక దినము సందర్భముగా ఢిల్లీలో జనసంఘము ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు.

ఈ ఒప్పందంద్వారా భారత పార్వభౌమాధిపత్యము, ప్రాంతీయ సమగ్రతలుకూడా అంతర్జాతీయ ట్రిబ్యునల్ తీర్పుకు వదిలినట్లవుతున్నదనీ పైగా కాశ్మీర్ దురాక్రమణ, పైవాదండయాత్రలుకూడా ఇటువంటి ఒప్పందాలద్వారా పరిష్కార మయ్యేందుకు ఒప్పుకున్నట్లవుతున్నదనీ శ్రీ వాజపేయీ విమర్శించారు.

కచ్‌లో పాకిస్తాన్ 8500 చదరపు మైళ్ళ భూభాగాన్ని క్లెయిం చేస్తున్నది. ఈ వివాదముపై ట్రిబ్యునల్ తీర్పు ఇస్తుంది. దాన్ని భారతదేశము ఆమోదించాల్సి ఉంటుంది కదా అని శ్రీ వాజపేయీ ప్రశ్నించారు.

ఎల్. ఎల్. ఎం. ప్రీవియస్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ ఎల్. ఎల్. ఎం. ప్రీవియస్ పరీక్షలో 3, 21, 83 నంబర్లుగల అభ్యర్థులు నెగ్గారు.

విద్యా విస్తరణ వల్లనే ఉత్తీర్ణతా శాతం తగ్గుదల

విద్యాకమిషన్ అధ్యక్షుడుడా॥కొఠారీఅభిప్రాయం: ప్రాంతీయభాషలోబోధనపట్లనేపలువురిసుముఖత

హైదరాబాద్, జులై 4

విద్యార్థుల్లోఉత్తీర్ణతాశాతంక్రమేపి తగ్గుటకు కారణము భారీ యెత్తున విద్యాబోధనను విస్తరింప జేయడమేనని విద్యా కమిషను అధ్యక్షుడు డా॥ కొఠారీ అభిప్రాయం వెల్లడించారు. అన్ని రాష్ట్రములలో పరిస్థితులీవిధంగానే ఉన్నవని ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ప్రతినిధులు ఉపాధ్యాయులను తరుచుగా బదిలీలు చేయుచున్నారని కొన్ని తరుణములలో ఈ బదిలీలు ఉద్దేశిగాజరుగుతున్నవని విజ్ఞప్తి చేసినందుపై విద్యకుసంబంధించిన యంత్రాంగమునంతయు పంచాయత్ రాజ్‌కు ఒప్పచెప్పినపరిణామమెట్లుండునను విషయమై విద్యా కమిషనువారు శీఘ్రముగా ఆలోచిస్తున్నారని ఆయన నిన్న సాయంకాలము ఈ రాష్ట్రపర్యటన ముగించుకొని వెళ్లు సమయమున పత్రికావిలేఖరులగోష్ఠిలో పస్తావించారు

విద్యాశాఖలో యంత్రాంగము, బోధనకు సంబంధించిన విషయములను వేరు చేయవలయునను ఈరాష్ట్రప్రభుత్వమువారి ఉద్దేశమునుగూర్చి కమిషన్ శ్లాఘించిరి.

విద్యారంగమును కేంద్రప్రభుత్వమే నిర్వహించే విషయమై కమిషన్ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా, కొన్ని రాష్ట్రములు దీనిని వారేనిర్వహించెదమని, మరికొన్ని కేంద్రము నిర్వహించిన బాగుండునని చెబుతూ భిన్నాభిప్రాయములు వెల్లడిస్తున్నారని డా॥ కొఠారీ తెలిపారు.

కాలాశాలకు ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశమును కోరినప్పుడు పాఠశాలాధికారులు చందాలడుగు విషయమును కమిషన్ వారికి తెలియపరచగా ఈపాఠశాలలలో విద్యాభివృద్ధి మెరుగుగా యుండునను అభిప్రాయము ప్రజలలో కలిగినందున పరిస్థితు లీ విధముగా పరిణమించినవి; కాబట్టి ప్రభుత్వముచే నిర్వహింపబడు పాఠశాలల్లో కూడ మంచి అభివృద్ధిని చూపిన ఈ సమస్య దానంతటఅదే పరిష్కారమగునని భావిస్తున్నారు.

కమిషను వారిని సందర్శించినవారు ఈరాష్ట్రములో బోధనా భాషగా ఏది ఉండవలయునను విషయమై చర్చించుతూ, కొందరుఅన్నిదశలలో ముఖ్యముగా కళాశాలలలో ఇంగ్లీషు భాషలోనే విద్యను బోధించిన బాగుండునని, మరికొందరు అన్ని దశలలో ప్రాంతీయ భాషలోధనా భాషగా యుండిన బాగుండునని వ్యక్తపరిచారు

కాని ఎక్కువమంది ప్రాంతీయ భాషబోధనా భాషగా యుండవలెనని కోరారని డా॥ కొఠారీ తెలియజేశారు.

ఈరాష్ట్రములో కలిసి పని రాష్ట్రములను విద్యా కమిషన్ ఇంతవరకు సందర్శించింది. సెప్టెంబరునెలలోపుగా మిగతా రాష్ట్రముల పర్యటన కూడా పూర్తి అవుతుంది. రాబోవు మార్చి నెలలోపుగా తాము తమ నివేదికను సమర్పించుకొనగలమని డా॥ కొఠారీ ఆశాభావము వెలిబుచ్చారు.

మదరాసుకు వెళ్ళినతదుపరి అచ్చట నుండి డా॥కొఠారీ తిరుపతి సందర్శించగలరు.

హైదరాబాదు జిల్లాపరిషత్తు:

10 గ్రామాల్లో పరిశ్రమలకై 17.5 లక్షలు మంజూరు

హైదరాబాద్, జులై 4

హైదరాబాద్ జిల్లాలోని వివిధప్రాంతాలలో 17.5 లక్షల వ్యయంతో 8 చిన్న తరహా పరిశ్రమలను స్థాపించడానికి హైదరాబాద్ జిల్లా పరిషత్తు స్థాయీ సంఘసమావేశంలో నిర్ణయించబడింది. ఈ సమావేశం జులై 1, 2 తేదీలలో జరిగింది. కలెక్టర్ శ్రీ వాసుదేవరావు అధ్యక్షత వహించారు.

గ్రామాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటిని - అభివృద్ధి పరచడానికి ఈ దిగువ పదిగ్రామాలూ ఎన్నుకోబడ్డాయి:

మోమిన్‌పేట, ధారూర్, బషీరాబాద్, పర్గి, శంకరపల్లి, మేడ్చల్, వార్సింగి, అంబర్‌పేట, గుణగల్లు, కొంగర కలాన్.

జిల్లాలోనిమాతాశిశుసంక్షేమకార్యక్రమాలు కూడా సమీక్షించబడ్డాయి. కుట్టుకేంద్రాల నిర్వహణకు ఒకఇన్‌స్ట్రక్టరెస్‌ను నియమించదలిచారు. ఈ కేంద్రాలకై రు. 9 వేలు మంజూరు చేయబడ్డాయి.

మద్రాసు నుండి రాష్ట్రపతి రాక

హైదరాబాద్, జులై 4

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నాల్గు రోజుల దక్షిణాది పర్యటన ముగించుకొని నేటి ఉదయం హైదరాబాద్‌కు విచ్చేశారు.

విమానాశ్రయములో గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర మంత్రులు స్వాగతమిచ్చారు. రాష్ట్రపతి గవర్నరుతో సహా బొలారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు.

నేలం ఉక్కు ప్రాజెక్టుకు అడ్డంకి ఏమీ ఉండరాదు

ఐదో ఉక్కు కర్మాగారం గురించిన నివేదికపై - మద్రాసు ముఖ్యమంత్రి వ్యాఖ్య

మధుర, జులై 4

సేలం ఉక్కు కర్మాగార పథకాన్ని విశాఖపట్నం, హాస్పేట ఉక్కు కర్మాగార పథకాలతో పోల్చడంగాని లేదా వాటితో పోటీకి నిలుపడంగాని జరుగరాదని, సేలం ప్రాజెక్టు స్వల్పపథకమనీ ఆ పథకాలు భారీపథకాలనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడిక్కడ అన్నారు.

ఐదో ఉక్కు కర్మాగారము విశాఖపట్టణంలో ఏర్పాటుచేయాలని ఆంగ్లో అమెరికన్ నిపుణులు సిఫారసుచేసినవిషయమై వ్యాఖ్యానిస్తూ శ్రీ భక్తవత్సలం సేలం ప్రాజెక్టు అరమిలియన్ టన్నుల ఉత్పత్తిశక్తి మాత్రమే కలిగి కాబట్టి మూడో ప్రణాళికలోనే దానికి అవకాశం కల్పింపబడింది. కాబట్టి మిగతావాటితో ఆ ప్రాజెక్టుకు పోటీ ఏమీలేదని అన్నారు. కేంద్రము మంజూరిఇస్తే వెంటనే దాన్ని ప్రారంభించవచ్చునని మంజూరీ లభిస్తుందనే ఆశిస్తున్నామనని ఆయన పేర్కొన్నారు.

శ్రీ భక్తవత్సలం టూటికారన్ వెళ్లుతూ దారిలో ఇక్కడ ఆగారు.

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ మద్రాసులో ఒక ప్రకటన చేస్తూ విదేశీ నిపుణుల నివేదికాంశము వల్ల సేలం ఉక్కు ప్రాజెక్టుకు రాగల ఇబ్బంది ఏమీలేదన్నారు. విదేశీ నిపుణుల్ని మిలియన్ టన్నులపైబడే ఉత్పత్తిశక్తిగల ఉక్కు కర్మాగారాల కోసం సిఫార్సు చేయమన్నారు. సేలం ప్రాజెక్టు అరమిలియన్ టన్నుల ఉత్పత్తికి ఉద్దేశించినదే కాక ప్రత్యేక తరహా ఉక్కు ఉత్పత్తి అవుతుంది. హాస్పేట, విశాఖపట్నం ప్రాజెక్టుల మాట అసలు ఎత్తుకోనినాడే సేలం ప్రాజెక్టుకు అంతా సిద్ధము చేయబడింది. సేలం ప్రాజెక్టుకు ఒక జపాన్ సంస్థ తగుసహాయం చేయదలిచి కేంద్రాన్ని అభ్యర్థించి ఉంది కూడా అని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

జపాన్ సంస్థకు సర్వేకయి తనమే అనుమతిస్తారనే తాను ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

మైసూరులో గ్రామదానం

మైసూరు, జులై 4

మైసూరు ప్రాంతానికి చెందిన ధార్వాడ్ జిల్లా, సోరల్‌కుట్టి అను గ్రామం పూర్తి గ్రామదానంగా ప్రకటించబడింది. అది 250 యకరాల పంట భూమికల గ్రామం. అక్కడ సమిష్టిగా వ్యవసాయం సాగేందుకై సమిష్టి వ్యవసాయ సంఘం ఏర్పాటు చేయబడింది. ఆ సంఘం తరపున గ్రామపురోభివృద్ధికి పూనుకొని పని చేయడానికి నిర్ణయించుకొని ఆ గ్రామప్రజలు కృషిచేస్తున్నారు.

విదేశీ నిపుణుల మంతనాలు

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ మద్రాసులో ఒక ప్రకటన చేస్తూ విదేశీ నిపుణుల నివేదికాంశము వల్ల సేలం ఉక్కు ప్రాజెక్టుకు రాగల ఇబ్బంది ఏమీలేదన్నారు. విదేశీ నిపుణుల్ని మిలియన్ టన్నుల ఉత్పత్తి శక్తిగల ఉక్కు కర్మాగారాల కోసం సిఫార్సు చేయమన్నారు. సేలం ప్రాజెక్టు అరమిలియన్ టన్నుల ఉత్పత్తికి ఉద్దేశించినదే కాక ప్రత్యేక తరహా ఉక్కు ఉత్పత్తి అవుతుంది. హాస్పేట, విశాఖపట్నం ప్రాజెక్టుల మాట అసలు ఎత్తుకోనినాడే సేలం ప్రాజెక్టుకు అంతా సిద్ధము చేయబడింది. సేలం ప్రాజెక్టుకు ఒక జపాన్ సంస్థ తగుసహాయం చేయదలిచి కేంద్రాన్ని అభ్యర్థించి ఉంది కూడా అని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

జపాన్ సంస్థకు సర్వేకయి తనమే అనుమతిస్తారనే తాను ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

న్యూయార్కులో టాక్సీడ్రయివర్ల సమ్మె

విపరీతంగా దౌర్జన్య సంఘటనలు

న్యూయార్క్, జులై 4

ఉడుకుతాక్ సైల్ పానీయాలు, చిరిగిపోయిన సైర్లు, వంకర్‌పడిన రేడియేటర్లు, దావానం వల్ల తెడిపోయిన విండ్‌మస్క్రీన్‌లు నిన్నఇక్కడ సమ్మె చేస్తున్న టాక్సీడ్రయివర్లు కోపోద్రిక్త ప్రదర్శనల్లో వాడిన పరికరాలు.

న్యూయార్క్‌లోని 18వేల మంది టాక్సీడ్రయివర్లు గత సోమవారంనుండి సమ్మె చేస్తున్నారు. అయినా సొంత టాక్సీలను నడుపుకొంటున్న డ్రయివర్లు 6వేలమంది, సమ్మె సమయములో పనిచేయవచ్చిన వారు మరో 5వేలమంది టాక్సీలను నడుపుతూనే ఉన్నారు. వీరిపై ఆగ్రహావిష్టులైన సమ్మె దారులు తమ దౌర్జన్యచర్యల్ని ఇనుమడింపజేస్తున్నారు. దొరికిన టాక్సీలను తగులపెట్టడం, తలకిందులు చేయడము కూడా జరుగుతున్నది.

ఈ దౌర్జన్యపరుల్ని అదుపులోఉంచడానికయి 1400 మంది పోలీసులు అత్యవసరముగా పనిచేస్తున్నారు. 50 కార్లలో పోలీసుదళాలు నిరంతరము న్యూయార్క్ వీధుల్లో గస్తీ తిరుగుతున్నాయి.

జపాన్ ఎగువ సభకు ఎన్నికలు

టోకియో, జులై 4

జపాన్ ఎగువ సభలోని 250మంది సభ్యులందు 127మంది కొత్త సభ్యులను ఎదుర్కొడానికి నేడు జపాన్‌లోని 40మిలియన్ ప్రజలు ఓటర్లలో పాల్గొన్నారు.

టోకియో వీధుల్లో మాత్రము కమ్యూనిస్టులు, కొమిటోవర్గంవారు సంఘర్షించుకోగా ముగ్గురు కమ్యూనిస్టులు, ఒక కొమిటో కార్మికుడు అరెస్టు గావించబడ్డారు.

గత నవంబరులో అధికారానికి వచ్చిన ఇసాకుపాటో కుగల ప్రజలాన్ని ఈఎన్నికలు నిరూపించగలవంటున్నారు.

భారతీయ సంస్కృతి

'సంస్కృతి' అంటే ఏమిటి? ఒకవిధంగా చెప్పాలంటే రసాత్మకమైన జీవితం అని అనవచ్చు. అయితే రసాత్మకం అంటే ఏమిటి? రసాత్మకతకూ, మానసిక వికాసానికి విడదీయలేని గాఢమైన అవినాభావసంబంధం ఉంది అనిచెప్పవచ్చు. మరి వికాసమంటే?

అందువల్ల సంస్కృతి అంటే జీవితంలో ఎదురయ్యే భౌతికవస్తుసంచయంవంటిదేదీకాదు. మనం ప్రయాణంచేయడానికి ఆకాశ విమానమూ కాదు, ఏనే రేడియోకాదు. భయపెట్టే ఆటంబాంబూకాదు. ఇవన్నీ నాగరికతకు చిహ్నాలుమాత్రమే. నాగరికత సంస్కృతి కాజాలదుకదా? శ్రీరామచంద్రుడూ, సీతాదేవి, వ్యాసమహర్షి, యుధిష్ఠిరుడూ, శ్రీకృష్ణుడూ, బుద్ధుడూ, క్రీస్తూ-వీరందరూ వారవస్త్రాల్ని ధరించారు. పాదచారులై పయనించారు. మోటూ రథయాత్రలను ఉపయోగించారు. తీరికన్న మనము నాగరికులమే. కాని మేం సంస్కృతి గలవారమని నిర్భయంగా గుండెలమీద చెయ్యివేసుకొని చెప్పగలవారు వారే కాని మనంమాత్రంకాదు.

స్థూలముగా అంటే 'సంస్కృతి' అనేది సత్పురుషులకు సంబంధించినది అనేది అర్థమవుతుంది. వారి జీవన సరళే ఒకవిధంగా సంస్కృతి. వారిని అవిధంగా ప్రత్యేకమయినవ్యక్తులుగా తీర్చిదిద్దినదేదో అదేసంస్కృతి. మరొక రకంగా చెప్పాలంటే సంస్కృతి అనేది ప్రజలందరి జీవన సరళిలోంచి నిర్ణయింపబడేదికాదు. కాలంలో అగిపోక నిరంతర జీవనస్రవంతివలె, అనవరతమూ ప్రవహిస్తూ; జీవితంలో గాఢముగా పెనవేసుకుపోయి, విడదీయరానంతగా అల్లుకుపోయి; ప్రజలమానసిక, రసాత్మక దృక్పథాలను తీర్చిదిద్దితూ కొన్ని ప్రయోజనాల్ని కల్పిస్తూ వారి సాంఘికజీవితాన్నికూడ ఆకృతిని యిచ్చేది సంస్కృతి.

ఉదాహరణకు, భారతీయ సంస్కృతినిగురించి ఆలోచిస్తాం. భారతీయత అనేది ఎప్పుడూ అది కోల్పోలేదు. అనేక జాగరికతల మధ్య నలిగిపోయినా, అనేక దురదృష్టకర పరిణామాల ప్రభావానికిలోనైనా, మరెన్నో పరిణామాలు సంభవించినా భారతీయ సంస్కృతిలోని మూలలిలువలు సమసిపోలేదు. నిరంతర ప్రవాహంవలె వాటి నుండి నేటివరకూ అంతరీక్షముగా కన్పిపిస్తూనేఉన్నది. మన జీవితానికి ఒకఅర్థాన్నీ, ఒకలక్ష్యాన్నీ కల్పిస్తూనే ఉన్నది. పతకాన్కారణంగానే అనేక పరిణామాలు సంభవించినాకూడా, ప్రొత్తవ్యవస్థలు ఎన్ని ఏర్పడినప్పటికీ మనసంస్కృతిని మనం పరిరక్షించుకుంటూనే సంస్కృతిని నిత్య తారతంగా వ్యక్తంచేయడాన్ని మనము సాధించగలిగాము. పునరుజ్జీవనాలాన్ని పరిశీలిస్తే ఈ సత్యం స్పష్టంగా,చక్కగా విశదమౌతుంది. గత ఒకటిన్నర శతాబ్దాలుగా కళ, సాహిత్య, తత్వరంగాలలో వెలువెల్లిన కొత్త పోకడలను గుర్తించినప్పుడూ, మన మూలలిలువల ప్రాశస్త్యపరికై ఆధునిక సమస్యలను సాధించుకోవడంలో వ్యక్తిపరంగా సంఘపరముగా కొనసాగిన ప్రయోగాలను పరిశీలించినప్పుడూ ఈ సత్యం తేటతెల్లమౌతుంది.

ఒక నొక మూలవిధానం ప్రధానముగాగల జీవనమే సంస్కృతి. ఆ మూలవిధానానికి జాతనంలేదు. కాలగతిలో ఒకపరిణామానికి మరొకపరిణామానికి మధ్య అదిఉంటుంది. ఒక పరిణామానికి అది అంతముగా నిలిచినా, మరోపరిణామానికి ప్రారంభం కావాలి. ఆ విధమైన మూలవిధానములో సంస్కృతి ప్రభావితమౌతుంది. ఈ మూలవిధానం కొన్ని ప్రాధమిక విలువలను వ్యక్తంచేస్తుంది. పైన చెప్పిన జీవనసరళిలో నడిచే ప్రజల సమష్టిదృక్పథంలో ఆ ప్రాధమిక విలువలు ప్రతిఫలిస్తాయి. ఎప్పుడయితేయీ మూలవిధానం తన ప్రత్యేకతను పోగొట్టుకుంటుందో అప్పుడే సంస్కృతి నశిస్తుంది. పురాతన ఈజిప్టు, గ్రీసు, రోము సంస్కృతుల విషయంలో యింతేజరిగింది. ఆ సంస్కృతి వాహినుల ప్రవాహగమనం ఆగిపోవడంతో వెనకటి విలువలుగాని, మూలవిధానముతో ప్రభావితమైన జీవన సరళిగాని లేవు; కేవలం ఈజిప్టు, గ్రీసు దేశవాసులుమాత్రం మిగిలిపోయారు.

సకాలంలో యీ మూలవిధానము ప్రవాహంగా పైకి ఉబికివచ్చినప్పుడు ఆమూలవిధానంతల్లి పరిఢవిల్లి ప్రాధమిక విలువలు అంతవరకూ రూపొంది, విచ్ఛిన్నయి అయోమయాన్ని తలపింపచేసిన అర్థిక, శాస్త్రీయ పద్ధతులవల్ల కుందుకునేట్టి కేయబడడమో, అణచివేయబడడమో జరుగుతూ ఉంటుంది. ఈ పరిస్థితులు ప్రాధమిక విలువల స్వరూప, పరిణామాలను మార్చివేసినప్పటికీ జాతిలో అంతర్మాథనంగా వున్న వాటిశక్తినీ, విషయాల్ని లేదా అర్థాల్ని- అవి మూలవిధానంనుండి తమను తాము ఉద్దేశింపజేసుకొంటున్నంతవరకూ,ఏమాత్రమూ నాశనము చేయలేవు.

సంస్కృతి: సత్పురుషులూ

మూలవిధానంతో ప్రాధమిక విలువలను పరిపోషిస్తూ, పునరుజ్జీవింపజేస్తూ అత్యధిక శ్రమతో ప్రజలలోని సత్పురుషులు నిరంతరకృషి చేసినప్పుడే ఆ ప్రజల చరిత్రకు ఒక అర్థమూ, ఒక లక్ష్యమూ, ఒక శక్తి ఒక కారణమూ ఉంటుంది. ఈ మూల విధానం మీద విశ్వాసం ఉండి, తద్వారా నే ఆత్మోన్నతిని పొందగలం అన్ననమ్మిక గల నిజమయిన సత్పురుషులే నిరంతరాయంగా అత్యధిక శ్రమతో యీ విషయమై కృషిచేయగలరు గాని సామాన్యులవల్ల గాదు.

అవిధమయిన సత్పురుషులు ఉద్భవించనప్పుడు ఆ కాలములో సంస్కృతి క్షీణించక మానదు. ఆత్మోన్నతిఅన్నది మామూలుమాట కాదు. అదొక పరిపూర్ణానుభవం- ఒక సత్యం- ఆత్మవికాసములో ఒక ముందడుగు- స్వయంసిద్ధి. 'నేను నాకన్న శక్తిమంతుడను' అన్న భావమువల్ల యిది సిద్ధిస్తుంది. యీభావమే ఆ వ్యక్తి చేసే ప్రతిపనిలోను, ఆలోచనలో మాటల్లోనే ప్రతి మాటలో మానవాళిని తెలిగించే ఒక అరని జ్యోతిగా యీశక్తి భాసిస్తుంది. ఒకరి సంస్కృతిలోని మూల విధానాన్ని కళద్వారాగాని, సాహిత్యం ద్వారాగాని లేదా మొత్తం జీవితంద్వారాగాని వ్యక్తం చేయడానికి ప్రయత్నించినప్పుడే యీ శక్తి అవిర్భవిస్తుంది. ఇదే సృజనాత్మకమయిన కృషియొక్క ఆనందం.

డాక్టరు. కె. ఎం. మున్షి

భారతదేశములో యుగ యుగాలుగా మనలోని సత్పురుషులకు మూలవిధానం నుండి వెల్లివిరిసిన కొన్ని కొన్ని ప్రాధమిక విలువలపై అపారమయిన విశ్వాసం ఉంటూ వస్తున్నది. మహాభారతం "భారతీయుల హృదయస్పందన" అనడములో యెంతయినా వాస్తవం ఉంది. అర్జునుడి నుండి గాంధీజీవరకు, ఆనాదినుండినేటివరకు, ప్రయాసిద్ధిని ప్రవచిస్తోంది. యిది వర్తమాన తరంలో రాష్ట్రపతినుండి అట్టడుగు వ్యక్తివరకూ లభనాది ప్రజలందరికీ శక్తిని ప్రసాదిస్తోంది. విశ్వామిత్రుడు, వసిష్ఠుడు, భీష్ముడు, యుధిష్ఠిరుడు, కృష్ణుడు, శ్రీరామచంద్రుడు- వీరందరిలో మా భారతీయ సంస్కృతి వికాసం, స్వయంసిద్ధి స్పష్టంగా గుర్తించగలం. పాతవిలువలను పునరుద్ధరించిన రామకృష్ణునిలోని అలౌకిక శక్తిగాని. లభనాది ప్రజలను కార్యోన్ముఖులను చేయగలిగిన గాంధీజీలోని లోకోత్తర శక్తిగాని స్వయంసిద్ధి వల్లనే లభ్యమైనవి.

ఆచార సంప్రదాయాలు, మతాభిమానాలు, మూఢనమ్మకాల ముసుగులో జరిగే అలంకారాలను గూర్చిగాక, ప్రాధమిక విలువలు, వాటి వెనుకనున్న భావనాశక్తిని గూర్చి ప్రస్తావిస్తాను. ఆచారసంప్రదాయాలు సమసిపోవచ్చు. తిరిగి అవి పునరావృత్తం కాకపోవచ్చు కూడ. మానవుని మేధావంతతి ఆలోచనా తీరు ఆధారముగానే అనేక మత నమ్మకాలు ఏర్పడ్డాయి. ఆలోచనా రీతి మారినప్పుడు నమ్మకాలు మారుతాయి. అయితే వీటన్నిటి వెనుక భావన వున్నది.

యుగాలతరబడి సజీవంగా ఉన్న మన సంస్కృతికి ఆలంబనమయిన యీ భావన యేమిటి? దీని తీరు తెన్నులు వివిధ యుగాలలోని దీని ఆకర్షణలు యేమిటి?

సంపూర్ణ మానవ వ్యక్తిత్వాన్ని రూపొందించి, అలసటలేని సమసిపోని చిదానందాన్ని వ్యక్తం చేయడమే జీవితలక్ష్యము. పరమావధి అనే విషయాన్ని యీభావన రూఢి పరుస్తుంది.

సమగ్రత : మూడు అంశాలు

వివరాలలోకి వెళ్ళకుండా యీసమగ్రతకు చెందిన మూడు అంశాలను ముచ్చటిస్తాను.

మొదటిది: శక్తి సంపత్తికి గౌరవ సంపదకు కేంద్రం మానవుడు. సమాధి, నిర్వాణం, మోక్షం. కల్యాణం ఎంటి ఆత్మసాక్షాత్కారం పొందే శక్తి సంభూతుడయిన మానవుడు తనవిధికి తానే కర్తగా ఉన్నాడు.

రెండవది; తప్పింపలేని కార్యకారణ సిద్ధాంతం ద్వారా పనిచేసే నైతిక క్రమం, ఆశయం యిచ్చి విశ్వాన్ని అస్థిరతలో ముంచుతున్నది.

మూడవది: సంపూర్ణత్వములో విశ్వాసం- లేక మీకు ఇష్టమయితే భగవంతుడని పిలువండి. దాని ప్రయోజనం సిద్ధించడానికి ఉపకరణముగా వ్యవహరించడమే మానవుని ఉత్తమోత్తమ పరమావధి.

అయితే యిది మతం వేదాంతం కాని సంస్కృతికాదని మీరంటారు. మరి సాంఘిక ఆశయాల మాటేమిటి? సంస్కృతి అభివృద్ధి గూర్చి దేశాన్ని గూర్చిన మాటేమిటి?

వేల సంవత్సరాలకు పూర్వం రెక్కలు లేని ద్విపాద జంతువుగా సువ్యవస్థితంగాని సంఘములో భీరువుగా జీవించే మానవుడు శాశ్వత అస్తిత్వం గూర్చిన జిజ్ఞాస లేకుండాగమ్యం వ్యక్తిత్వం లేని జీవనంగడిపే వాడు. అయితే ఉన్నత జీవన మార్గానికి కృషి చేసే శక్తి మానవునికి ఉన్నది. అదే దైవత్వాన్వేషణకు దారితీసింది. ఆధ్యాత్మిక చింతన, అధికుడననే భావన, అవినాభావ సంబంధముగల ప్రాధమిక విలువల ప్రాముఖ్యమునకు కూడా ఈ శక్తి మార్గమేర్పరిచింది. మానవుడు దైవాంశ సంభూతుడనీ, భగవంతునిలో అంతర్భాగమై మనిషి అవుతాడనే పరమ రహస్యాన్ని యీ శక్తిజ్ఞల తెలుసుకోగలిగాడు. అర్జునుడు తనకు తాను భగవంతునికి అర్పించుకుని, నిమిత్తమాత్రుడయి తద్వారా ఆయనలో లీనమయినాడు.

మానవుడు తన మానవ హద్దులను అధిగమించి తననుతాను పరమాత్మకు సమర్పించుకుని దైవత్వాన్ని సిద్ధింపజేసుకోవడమే ప్రాధమిక విలువలకు ప్రాతిపదికఅని ఆర్యులు, భారతీయులు భావించారు. ఆతర్వాత భారతీయులు దీనినే సంస్కృతిగా తీసుకుని స్వీకరించారు.

ఇది కేవలం, మతైక, ఆధ్యాత్మిక భావనకాదు. యిది మహత్తర సృజనాత్మకమైన భావన. మానవుడు శక్తిస్వరూపుడై నాడు. ఈ భావన ప్రేరణ ప్రభావంతో ప్రాధమికవిలువ ద్వారా మానవునితో అవినాభావ సంబంధంగల సాంఘిక బాంధవ్యం, మేధావరమైన, రసాత్మకమైనవిజయాలు చేకూరాయి.

భిన్న పాత్రలు: కుటుంబ వ్యవస్థ

ఈభావనద్వారా వెలువడిన కొన్ని ప్రాధమిక విలువలను గూర్చి ప్రస్తావిస్తాను. లౌకిక జీవితం శాశ్వతబంధంగా ఉత్కృష్టత పొందినది. పురుషుడు-స్త్రీ వివాహం ద్వారా ఐక్యమై విడదీయరాని బంధం-పార్వతీ పరమేశ్వరుల-గా భావం, భాషగా సమైక్యం అయినారు, యీ ప్రాధమిక విధానం ద్వారా మన సమాజంలో విచ్ఛేదనలేని కుటుంబ వ్యవస్థ ఏర్పడింది. తద్వారా సీత, సావిత్రివంటి వర్ణింపశక్యంగాని అందచందాలుగల పాత్రల సృష్టిజరిగి లలితకళలు, సాహిత్యము ద్వారా అపారమైనకృషి సృజనాత్మకమైన శక్తి వెల్లివిరిసింది. జీవితము ద్వారా తనకుతాను సమర్పించుకునే సహగమనంఏర్పడింది.

ఇతర ప్రాధమికవిలువల్లో ఒకటైన అనన్యజనకుల దైవత్వం. ఇది జీవితంలో విడదీయరాని శివ, శక్తులుగా రూపొందాయి. సంస్కృతిని పాదిందాలని కృషిచేస్తున్నమానవునికి ఇది రెండు నికరమైన పువాదులను అందించింది. గత, వర్తమాన, భవిష్యత్తుల మధ్య కేంద్రావరధిగాజనకుడు,విడదీయరాని శక్తి ప్రచారిగా జననిఇవి అవుతాయి. యీ విధంగా యీ విధానం ద్వారా మాతృత్వఅధిక్యంతో శక్తిసౌందర్యాల ప్రాతిపదికపై గృహము నెలకొన్నది. ఇది కులం, గోత్రం, జాతి ఏర్పాటుకు మార్గం ఏర్పరచిది వంశ గౌరవము వంశానికి చెందిన పితరులకు శ్రద్ధాంజలి ఘటించడం, గురుపూజ వంటి కార్యక్రమాలకు బాంది జరిగింది. పితృలోకము, దేవలోకము అన్నిటినీమించి "వసుదైకకుటుంబము" వంటి కొత్త విలువలు సృష్టించారు. తెలియనిరీతిగా యీ విధానం వేరూనిన తర్వాత "బ్రహ్మ, శూద్ర, శునకం సమానులు" అనే అన్ని జీవులను ప్రేమించే సిద్ధాంతం ఏర్పడింది. జీవదయ సిద్ధాంతమును రామకృష్ణ వ్యతిరేకించారు. "నాలో దేవుడున్నట్టే మూగజీవిలో కూడా వున్నాడు "అయితే యిక దయఎందుకు" అని ఆయన అన్నాడు. "అన్నిటిలో నన్ను చూడండి, నాలో అన్నిటి నీ చూడండి" అని శ్రీకృష్ణుడు అన్నాడు. యిది అఖరు దశ.

అన్ని సంస్కృతులు విలువను అంగీకరించనంతవరకు యే సంస్కృతిగూడ విశ్వజనీనము కాజాలదు. యే సంస్కృతిఅయినాఈవిలువనుఅంగీకరించనంతవరకు మానవ హృదయ తపనను సంతృప్తిపరచలేదు. మానవ సమస్యలను పరిష్కరించజాలదు. తమ వ్యక్తిత్వాన్ని సమగ్రము చేసుకొని వ్యక్తిత్వపు సంపూర్ణ సమైక్యతను సాధించడానికి అన్ని జాతులలోని మానవోన్నతులు పరిశ్రమించాలని మన సంస్కృతి అంతర్లీనంగా చాటుతున్నది.

విలువలు: ఇనుపతెరలు

దాని ప్రపంచం తనమీదనే తాను యుద్ధం ప్రకటించుకున్నది. ప్రాధమిక విలువ తిరస్కరించబడింది. స్త్రీలు, పురుషుడని కొన్ని సంకుచితమైన నీతులతో కట్టివేసి వారిని సామాజిక జీవశాస్త్ర పరిధికి మాత్రమే బంధించివేసి. ఆధ్యాత్మిక సమైక్యతా గౌరవము వారికి దక్కకుండా చేసేది విలువలను సృష్టించడానికి కొన్ని సంస్కృతులు ప్రయత్నించుచున్నవి. మాతృభూమి మీది ప్రేమ, భగవంతుని మీదిభక్తి, పూజనీయులైన తల్లిదండ్రులు, పవిత్రమైన కుటుంబమువంటి విషయాల ప్రాధమిక విలువనుగూడ యీసంస్కృతులు తిరస్కరించుచున్నవి. వాటి విలువలు వాటివే. ఎన్నుకొనేవారు, ఎన్నుకోనివారు అను రెండు తరగతుల ప్రజలుండి యీసంస్కృతులు మానవజాతిని విభజించుతున్నవి. యీ వర్గపోరాటం సాంఘికాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టినది. రెండో పంచవర్ష ప్రణాళిక కాలములో సాంఘిక నైతిక పునరుద్ధరణపథకాన్ని ప్రభుత్వక ప్రారంభించినది. ఈ దశకంలో దరాష్ట్రములో స్త్రీ సముద్ధరణ కేంద్రాలు నెలకొల్పారు. ఇవి ప్రస్తుతం హైద్రాబాదు, రాజమండ్రి, కర్నూలు, విజయవాడ, ఏలూరు, కైత్లాపూర్, సంగారెడ్డిలో వున్నాయి.

మూడో పంచవర్ష ప్రణాళిక కాలములో 1961 అక్టోబరు 4వ తేదీన మహబూబ్ నగర్‌లో రాష్ట్ర స్త్రీ సముద్ధరణ గృహాన్ని నెలకొల్పారు. ఈ కేంద్రములో వితంతువులకు, నిరాశ్రయులయిన స్త్రీలకు, భర్తలు వదిలేసిన భార్యలకు ఆశ్రయం కల్పించడము ముఖ్యాశయం. వివిధ కుటుంబాల నుండి వచ్చిన విభిన్న వాతావరణములో బతికిన మహిళలు, పతితలయిన స్త్రీలు రకరకాలవ్యక్తిత్వాలు గల స్త్రీలకు ఇక్కడ కల్పించిన క్రమశిక్షణ క్రింద ఆశ్రయం కల్పిస్తారు ఈ సముద్ధరణ కేంద్రాలలో వీరికి మూడేళ్ళపాటు ఆశ్రయం ఇచ్చి, ఉచితభోజన, వస్త్రసౌకర్యం కల్పించి, వారికి తగిన వృత్తులలో శిక్షణఇస్తారు. విద్యాశిక్షణ పట్ల ఆసక్తిలేని వారికి వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చి వారు ప్రత్యేకమైన నైపుణ్యాన్ని చూపెడితే ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు పంపుతారు. ముఖ్యముగా కుట్టుపని మొదలయిన వాటిలో శిక్షణపొందిన వారిని కుట్టు కేంద్రాలలో శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయినులుగా నియమిస్తారు. ఇతర వృత్తులలో శిక్షణపొందిన వారికి కొత్తగా కొలువు యా. ల ఖర్చుతో ప్రారంభించిన పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాలలో ఉద్యోగాలుఇచ్చి జీవనోపాధి చూపుతారు.

ఇంతవరకు ఇక్కడి కేంద్రములో 221 మంది స్త్రీలు శిక్షణపొందినారు. వారిలో 78 మందికి వివిధ వృత్తులలో ఉపాధి కల్పించబడింది. ప్రస్తుతం ఈ గృహం అద్దెపు తీసుకోబడిన ఒక అందమయిన భవనములో వుంది. 1965-66లో ప్రత్యేకంగా స్వంత భవనాన్ని నిర్మించడానికి గాను ప్రభుత్వము ఒక లక్ష 70 వేల రూపాయలను మంజూరు చేసినది.

ఈ కేంద్రములో పర్యవేక్షక జరపడానికి ఒక ప్రత్యేక మహిళా సూపర్నెంటు, ఆధికార మహిళా సభ్యులయిన వారి కమిటీ సలహా సంప్రదింపులతో పని నడుపుతారు.

వృత్తిపరీక్షలకు కూర్చోడానికయి శిక్షణ ఇచ్చే నిమిత్తం ఈ కేంద్రంలో శిక్షణ పొందిన ట్రాప్టు ఇన్ స్ట్రక్టర్‌లు వున్నారు. ప్రస్తుతం సూపర్నెంటుగా వున్న కుమారి కె. లీలా ఈకేంద్ర అభివృద్ధికి చాలా కృషిచేస్తున్నారు. 8 వ తరగతి లోపించడానికి కాలికలతోసం ఇద్దరు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అవసరముందని ఆమె వెల్లడించారు.

ఈకేంద్రం కేంద్ర ప్రభుత్వ సహాయముతో నెల్వకొల్పబడింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలసి ఖర్చును భరిస్తాయి.

అంబర్ చర్కాల వితరణ

రాష్ట్ర స్త్రీ సముద్ధరణ కేంద్రంలో జరిగిన ఉత్సవంలో జులై మొదటి తేదీనాడు శ్రీమతి యస్. యన్. అచంట కేంద్రంలోని 16 మంది మహిళలకు అంబర్ చర్కాలను పంచిపెట్టారు.

జిల్లా పరిషత్ చెయిర్మెన్ శ్రీ కె. కె. రెడ్డి ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ ఈ చర్కాలు మహిళలకు,వారు తమ తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళిన తర్వాత ఉపాధిని కల్పిస్తాయని, ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డువారు ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవలసిందని ఆయన కోరారు శ్రీమతి కె. కె రెడ్డి కూడా ఈ ఉత్సవానికి వచ్చారు.

ఈ అంబర్ చర్కా ఖరీదు 18) రూ. లు. ఈ చర్కాను పొందినవారు మొదట్లో 52 రూ. లు. చెల్లించవలసి వుంటుంది. స్థానికశాఖ ఖాదీ గ్రామోద్యోగబోర్డువారు ఈ మహిళలకు నూలు తీయడంలో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తారు.

చర్కాల ప్రయోజనం గురించి చెబుతూ గాంధీజీకు సిద్ధాంతాలలో దీనికి ఎంత ప్రాముఖ్యతవుందో బోర్డుకు చెందిన ఉపాధ్యక్షులు అర్గనైజర్ శ్రీ సత్యనారాయణరెడ్డి వివరించారు.

కేంద్రం సూపరింటెండెంటుకుమారి కె. లీలా అతిథులకు స్వాగతం చెప్పారు.

ప్రాంతీయ భాషల్లో యు.పి. ఎస్.సి. పరీక్షలు

ఇంకా పరిశీలనలోనే ఉన్నట్లు కేంద్ర హోం శాఖ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 4

యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్షల్లో ప్రాంతీయ భాషల్ని ప్రవేశపెట్టే అంశం పూర్తిగా ఇంకా పరిశీలనలోనే ఉందిగాని ఎట్టి తుదినిర్ణయమూ గైకొనబడలేదని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

యు.పి.ఎస్.సి.పరీక్షల్లో ప్రాంతీయ భాషల్ని ప్రవేశపెడితే ఏర్పడే సంక్లిష్టతల్ని గురించి ఒక మోడల్ రేషన్ ఫార్ములా సంతృప్తికరంగా తయారు చేయడంలోగల కష్టాన్నిగురించి ఇంకా పరిశీలన జరుగుతున్నదట. కాగా వచ్చే యేటినుండి ప్రాంతీయ భాషలలో యు.పి.ఎస్.సి. పరీక్షలు జరిపించాలని ఏమీ నిర్ణయం గైకొనబడలేదని కేంద్ర హోంశాఖ తెలిపింది.

.....

అల్జీరియా నూతన నాయకులతో డా॥ సుబాంద్రియో చర్చలు

ఆఫ్రేషియా సమావేశ స్థాయీసంఘాన్ని విస్తరించ వద్దని సలహా

అల్జీర్స్, జులై 4

రెండో ఆఫ్రేషియా సమావేశాన్ని ఏర్పాటు చేయడానికిగాను పనిచేసే స్థాయీసంఘ సభ్యత్వాన్ని 15 నుండి పెంచాలని జరిగే ప్రయత్నాలకు లొంగవలదని ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో అల్జీరియా నూతన నాయకుల్ని కోరాడు.

డా॥ సుబాంద్రియో అల్జీరియా నూతన నాయకులతో రెండు దినాల చర్చల అనంతరం విమానంలో నిన్న మీరుట్ వెళ్ళాడు.

ఈ స్థాయీసంఘములో విస్తృత ప్రాతినిధ్య కల్పనకుగాను సభ్యత్వ సంఖ్యను పెంచాల్సిందిగా ఇండియా, టర్కీ, జపాన్ ఇంకా మరికొన్ని రాజ్యాలు కోరినట్లు తెలుస్తున్నది. ఇటీవల్లో ఏర్పాటైనప్రస్తుత స్థాయీసంఘంలో పైనాకుదాని అనుయాయి రాజ్యాలకు ప్రాతినిధ్యం అధికముగా ఉంది. ఈ స్థాయీసంఘంలో సరయిన ప్రాతినిధ్యంలేనివలు దేశాలు ఫిర్యాదు చేశాయని తెలుస్తున్నది.

కైరోలోగత వారంలో సుకర్నో, నాసర్, చౌఎన్ లై, అయూబ్ ఖాన్‌లు కలసి చర్చించుకున్నఅంశాల పర్యవసానాన్ని కూడా డా॥ సుబాంద్రియో అల్జీరియా నాయకులకు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

అల్జీరియా నూతన ప్రభుత్వాన్ని బలపరుస్తూ ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో పంపిన సందేశాన్ని డా॥ సుబాంద్రియో కర్నల్ బౌమెదైన్‌కు అందజేశాడు-

ఘానా ప్రధానశాఖామంత్రినాయకత్వాన ఘానా ప్రతినిధివర్గం ఒకటి కూడా ఇక్కడ రెండుదినాలు చర్చలు జరిపింది. ఘానా ప్రభుత్వము బెన్ బెల్లా ప్రభుత్వ పతనం నిమ్మట నూతన నాయకులతో ఉన్నతస్థాయి చర్చలు సాగించడం కూడా ఇదే తొలిసారి.

.....

జాన్ ఫ్రీమన్

న్యూఢిల్లీ, జులై 4

ఉద్యోగ విధుల నిర్వహణలో మామూలు సంప్రదింపులు జరిపే నిమిత్తము భారతదేశంలో బ్రిటిష్ హైకమీషనరు జాన్ ఫ్రీమన్ 1 వ తేదిన లండన్‌కు బయలుదేరివెళ్లారు. ఆయన అక్కడ పదిరోజులు టాడు.

వనమహోత్సవం

ఇక్కడ జులై మొదటి తేదీన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా పరిషత్ ఆవరణలో 16వ వనమహోత్సవం ఘనముగా జరిగింది. ఈ ఉత్సవానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వాధికారులు హాజరయినారు మొక్కలు నాటడానికిముందు పోలీసు బ్యాండువారు వాద్యసంగీతాన్నిసమకూర్చారు. జిల్లాపరిషత్ చెయిర్మెన్ శ్రీ కె.కె.రెడ్డి మొక్కనునాటారు. ఈ ఉత్సవానికి కలెక్టర్ శ్రీ యస్. యన్. అచంట అధ్యక్షత వహించారు అతర్వాత అధికార అనధికార ప్రముఖులందరు వరుసగా ఒక్కొక్క మొక్క నాటవలసిందని కలెక్టర్ గారు ఆహ్వానించారు.

ఉత్సవానికి వచ్చిన అనధికారప్రముఖులలో పురపాలకసంఘ వైస్ చైర్మెన్ శ్రీ సత్తూరా రంగయ్య, మహబూబ్‌నగర్ పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరెడ్డి, మహబూబ్ విద్యా సమితి సహాయ కార్యదర్శి శ్రీ వహీద్ బేగ్ జిల్లాపరిషత్ సభ్యులు శ్రీ రాఘవేంద్రరావు, స్థానికవ్యాయవాదులు శ్రీ హనన్ అలీ మిర్జా వున్నారు.

పై రెండు కార్యాలయాలలో మొక్కలు నాటే ఈ ఉత్సవాన్ని జిల్లా వ్యవసాయాధికారి శ్రీ గోపేశ్వరరావు ఏర్పాటు చేశారు.

మహబూబ్ నగర్‌లో మహిళా సముద్ధరణ కేంద్రం కృషి

మహబూబ్‌నగర్, జులై 4

సమాజములో స్త్రీ హక్కులను కాపాడి, ఆమె జీవితాన్ని సురక్షితం చేయడానికి రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖవారు చాలా కృషిచేస్తున్నారు. కుటుంబ జీవితానికి స్త్రీ కీలక మయిన వ్యక్తి అనెసాంఘికభద్రత ఎంతయినా అవసరమయిన ఈ తరుణంలో మహిళా సంక్షేమశాఖ మహిళల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టినది. రెండో పంచవర్ష ప్రణాళిక కాలములో సాంఘిక నైతిక పునరుద్ధరణపథకాన్ని ప్రభుత్వక ప్రారంభించినది. ఈ దశకంలో దరాష్ట్రములో స్త్రీ సముద్ధరణ కేంద్రాలు నెలకొల్పారు. ఇవి ప్రస్తుతం హైద్రాబాదు, రాజమండ్రి, కర్నూలు, విజయవాడ, ఏలూరు, కైత్లాపూర్, సంగారెడ్డిలో వున్నాయి.

మూడో పంచవర్ష ప్రణాళిక కాలములో 1961 అక్టోబరు 4వ తేదీన మహబూబ్ నగర్‌లో రాష్ట్ర స్త్రీ సముద్ధరణ గృహాన్ని నెలకొల్పారు. ఈ కేంద్రములో వితంతువులకు, నిరాశ్రయులయిన స్త్రీలకు, భర్తలు వదిలేసిన భార్యలకు ఆశ్రయం కల్పించడము ముఖ్యాశయం. వివిధ కుటుంబాల నుండి వచ్చిన విభిన్న వాతావరణములో బతికిన మహిళలు, పతితలయిన స్త్రీలు రకరకాలవ్యక్తిత్వాలు గల స్త్రీలకు ఇక్కడ కల్పించిన క్రమశిక్షణ క్రింద ఆశ్రయం కల్పిస్తారు ఈ సముద్ధరణ కేంద్రాలలో వీరికి మూడేళ్ళపాటు ఆశ్రయం ఇచ్చి, ఉచితభోజన, వస్త్రసౌకర్యం కల్పించి, వారికి తగిన వృత్తులలో శిక్షణఇస్తారు. విద్యాశిక్షణ పట్ల ఆసక్తిలేని వారికి వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చి వారు ప్రత్యేకమైన నైపుణ్యాన్ని చూపెడితే ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు పంపుతారు. ముఖ్యముగా కుట్టుపని మొదలయిన వాటిలో శిక్షణపొందిన వారిని కుట్టు కేంద్రాలలో శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయినులుగా నియమిస్తారు. ఇతర వృత్తులలో శిక్షణపొందిన వారికి కొత్తగా కొలువు యా. ల ఖర్చుతో ప్రారంభించిన పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాలలో ఉద్యోగాలుఇచ్చి జీవనోపాధి చూపుతారు.

ఇంతవరకు ఇక్కడి కేంద్రములో 221 మంది స్త్రీలు శిక్షణపొందినారు. వారిలో 78 మందికి వివిధ వృత్తులలో ఉపాధి కల్పించబడింది. ప్రస్తుతం ఈ గృహం అద్దెపు తీసుకోబడిన ఒక అందమయిన భవనములో వుంది. 1965-66లో ప్రత్యేకంగా స్వంత భవనాన్ని నిర్మించడానికి గాను ప్రభుత్వము ఒక లక్ష 70 వేల రూపాయలను మంజూరు చేసినది.

ఈ కేంద్రములో పర్యవేక్షక జరపడానికి ఒక ప్రత్యేక మహిళా సూపర్నెంటు, ఆనధికార మహిళా సభ్యులయిన వారి కమిటీ సలహా సంప్రదింపులతో పని నడుపుతారు.

వృత్తిపరీక్షలకు కూర్చోడానికయి శిక్షణ ఇచ్చే నిమిత్తం ఈ కేంద్రంలో శిక్షణ పొందిన ట్రాప్టు ఇన్ స్ట్రక్టర్‌లు వున్నారు. ప్రస్తుతం సూపర్నెంటుగా వున్న కుమారి కె. లీలా ఈకేంద్ర అభివృద్ధికి చాలా కృషిచేస్తున్నారు. 8 వ తరగతి లోపించడానికి కాలికలతోసం ఇద్దరు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అవసరముందని ఆమె వెల్లడించారు.

ఈకేంద్రం కేంద్ర ప్రభుత్వ సహాయముతో నెల్వకొల్పబడింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలసి ఖర్చును భరిస్తాయి.

అంబర్ చర్కాల వితరణ

రాష్ట్ర స్త్రీ సముద్ధరణ కేంద్రంలో జరిగిన ఉత్సవంలో జులై మొదటి తేదీనాడు శ్రీమతి యస్. యన్. అచంట కేంద్రంలోని 16 మంది మహిళలకు అంబర్ చర్కాలను పంచిపెట్టారు.

జిల్లా పరిషత్ చెయిర్మెన్ శ్రీ కె.కె

2 వ వారం

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:

మంగమ్మ శపథం

కా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

రీగల్ - హైదరాబాద్

2 ఆటలు: 6-30 9-30

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి

అత్యద్భుత అసమాన మహోజ్వల పౌరాణిక గాథా చిత్రం

రంగ్‌లోక్స్:

మహాసతి అనసూయ

కా: అనిశాగుహ, సాహుమోదక్, జయశ్రీగాడ్కర్, బాబులు, జీవన్, సుందర్, టున్‌టున్,

దర్శకత్వం:

ధీరూభాయ్‌దేశాయ్

సంగీతం:

ఎస్. ఎన్. త్రిపాఠి.

అశోక్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—విజయ రిలీజ్.

4వ సంయుక్త వారం

శ్రావ్యమైన సంగీతంతో అత్యద్భుత సన్నివేశములుగల చిత్రం

మూవీ ఫేస్:

ఆధీ రాత్ కే బాద్

కా: అశోక్‌కుమార్, రాగిణి, శైలేష్‌కుమార్, ఆగ.

దర్శకత్వం:

నానాభాయ్‌భట్

సంగీతం:

చిత్రగుప్త.

రాయల్ - హైదరాబాద్ మినర్వా - సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 3-30, 6-30, 9-30

—మహేశ్వరి రిలీజ్

16 వ వారం

రాహత్ - ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

సెలెక్టు - బాల్లారం

రోజు 2-30, 6-00, 9-30

ప్రేక్షకులతో థియేటర్లు కిక్కిరిసి పోవుచున్నవి....

అలిండియా పిక్చర్స్ సమర్పించు:

సింధ్‌బాద్ - అలీబాబా & అల్లాద్దీన్

(ఈస్ట్‌మన్ కలర్)

ప్రభాత్ - హైదరాబాద్ అజంతా - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

—మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్.

ఖాదీ ఉద్యమ ప్రముఖుడు శ్రీ పి.వి. రాఘవన్‌జీ

ఆంధ్రదేశంలో ఖాదీవుద్యమము లోనూ, గృహ పరిశ్రమల విస్తరణ కార్యక్రమంలోనూ, రెండు దశాబ్దాలుగా పనిచేసుకుపోయిన ప్రముఖుల శ్రేణికి చెందిన వారిలో శ్రీ పి. వి. రాఘవన్‌జీ ఒకరు.

విన్నతనంలోనే, విద్యాభ్యాసము జరుగుతూన్న రోజులలోనే గాంధీజీ దండి సత్యాగ్రహయాత్ర విదేశ వస్త్ర బహిష్కరణోద్యమాలవైపునకు ఆకర్షింపబడి వాటి ప్రభావానికిలోనై అప్పట్లో కానిన విద్యగా పరిగణింపబడిన ఆంగ్ల విద్యకు ఉద్వాసన చెప్పి

జులై, 5, 6, 7, 8 తేదీలు

ఉ॥ 11-30 కు ప్రత్యేక ఆటలు:

మంచి రోజులు వస్తాయి

కా: జగ్గయ్య, జమున, రాజనాల.

కమల్ - హైదరాబాద్

మినర్వా

నేడు, రేపు, గురువారము వరకు

ప్రతిరోజు ఉ॥ 11.0 గం॥

ప్రత్యేక ఆట:

నువ్వా - నేనా

కా: కాంతారావు, రాజనాల, దేవిక, రాజశ్రీ, కన్నాంబ, బాలకృష్ణ.

10 సంయుక్త వారం

కా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం.

సాగర్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్

రోజు 3ఆటలు 2-30, 6-00, 9-30

రామా ప్రభాత్ సుందర్

వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్

కె. సి. కాల్వలో టాంగా దొర్లిపడి 7 గురి మృతి

కర్నూలు, జులై 4

కర్నూలు - కడప కాల్వలో వోక టాంగా పడిపోయిన ప్రమాదములో ఏడు గురు వ్యక్తులు మరణించారు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు కూడా ఉన్నారు.

ఈ ప్రమాదం మొన్న శుక్రవారం నాడు జరిగింది.

ఆ టాంగా ఎక్కినవారి చేతులలో ఉన్న పసాది పసిపాపను కాలువలో కొట్టుకు పోతుండగా దిగువన కాపాడారు.

టాంగా పోతుండగా ఒక గర్గ వేగంగా దిగివచ్చి గుర్రంమీద బాగీలి గుర్రాన్ని పొడుచుకుతినడం ప్రారంభించింది. గుర్రం బెదిరి అటూఇటూ పరుగెత్తడంతో టాంగా కాలువలోకి దొర్లి పడింది.

టాంగా వాలా ఒడ్డుకు ఈదుకు వచ్చాడు; కాని గుర్రం నీళ్ళలోమునిగి పోయింది. చనిపోయినవారి శవాలన్నీ నిన్న బైటికి తీశారు.

స్టీవెన్సన్ రాజీనామాకై అమెరికన్ మేధావుల డిమాండు

న్యూయార్కు, జులై 4

న్యూయార్కులోని 180 మంది మేధావులుకలిసి ఐక్యరాజ్యసమితిలోని అమెరికా ప్రతినిధి అడ్లిస్టీవెన్‌సన్‌ను వియత్నాంలోను డొమినికన్ రిపబ్లిక్‌లోను అమెరికావారు అనుసరిస్తున్న విధానమును నిరసిస్తూ తన పదవికి రాజీనామా ఇవ్వమనికోరారు. అప్పటికి కాని అమెరికా తన అంతర్జాతీయ విధానములోని లోటుపాట్లను గుర్తించదని వారి అభిప్రాయం. వియత్నాంలోను, డొమినికన్ రిపబ్లిక్‌లోను అమెరికా ప్రవర్తన సమితి ఛార్టరును, అంతర్జాతీయ న్యాయమును మానవ ప్రవర్తనను ఉల్లంఘించి వారికందరికీ తీవ్రమైన విచారమును కలిగిస్తున్నదని వీరు పేర్కొన్నారు. వీరిలో సాహిత్య వేత్తలు, శాస్త్రజ్ఞులు, రంగస్థల ప్రముఖులు పలువురున్నారు.

అడ్లిస్టీవెన్‌సన్ సమితిలో అమెరికా ప్రతినిధిగా ఉండడమువల్లను ఇంతకు పూర్వము దేశ గౌరవ మర్యాదలు అనేకమార్లు కాపాడినందున ప్రస్తుత పరిస్థితులలో తన బాధ్యత ఎంతవరకు ఉన్నదను విషయము ఆలోచించవలెనని వారు హెచ్చరించారు.

పత్రికావిలేఖరులు ప్రత్యేకంగా విని ప్రకటించు వార్తలకు కాను, ప్రభుత్వమువారు పత్రికల ద్వారా ప్రకటించు వార్తలకు చాలా తేడాలు ఉన్నవి. ఈ తేడాలకు కాను కూడా బాధ్యుడనే విషయమును గుర్తించుమన్నారు.

ఇంతకుపూర్వం ఆయన అన్ని సమస్యలను న్యాయముగాను, శాంతియుతముగాను పరిష్కరించగలమని హామీ ఇచ్చారు. కాబట్టి ప్రస్తుత పరిస్థితులు తనకు తీవ్రమైన ఆందోళనను కలిగిస్తుండవచ్చునని వారన్నారు, కాబట్టి ప్రభుత్వవిధానములో సద్భావములు కలుగుటకు ఆయన కృషిచేయవలసిదిగా వారాలసిస్తున్నామన్నారు.

కాబట్టి ఆయన సమితి ప్రతినిధి పదవికి రాజీనామా ఇచ్చి ప్రచార ప్రతినిధిగా నిలబడి తమ దేశపు గౌరవ ప్రతిష్టలనునిలిపి ప్రపంచశాంతికి దోహదము చేయవలెనని ఆయనను అభ్యర్థించారు.

ఫిబ్రవరిలోగా బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం

ప్రధాని బర్న్‌హాం డిమాండు

జార్జిటౌన్, జులై 4

బ్రిటిష్ గయానా ప్రధాని ఎల్.ఎఫ్.ఎస్. బర్న్‌హాం విన్న విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ తమ కాలనీకి వచ్చేఫిబ్రవరిలోగా స్వాతంత్ర్య ప్రదానం జరగాలని డిమాండు చేశాడు. గయానా ప్రజల మెజార్టీ అభిప్రాయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గమనించాలన్నాడు.

అమెరికన్‌తో సుబాష్ బోస్ కుమార్తె వివాహం

వియెన్నా, జులై 4

స్వర్గీయ సుభాష్ చంద్రబోస్ కుమార్తె అనితాబోస్ రేపు సోమవారంనాడు అమెరికా పౌరుడైన డాక్టర్ మార్టిన్ ఫాఫ్‌ను పెండ్లాడబోతున్నది. వియెన్నా యూనివర్సిటీలో అనితాబోస్ ఇటీవలనేతన వ్యాయశాస్త్రాధ్యయం పూర్తిచేసి, భారత రాయబారి శ్రీ పరమేశ్వర నారాయణ హస్కరు ఈ వివాహానికి హాజరవుతారు. మంగళవారంనాడే నూతన దంపతులు అమెరికా వెళ్ళిపోతారు.

కచ్‌లో సరిహద్దు వివాదమేలేదు

ఒప్పందాన్ని గురించి రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ విపులీకరణ

పాట్నా, జులై 4

పాకిస్తాన్‌కు కచ్ కాడువలో కొంత భూభాగంపై హక్కువిషయంతగాదా ఉన్నదని భారతదేశము ఏనాడు గుర్తించియుండలేదని రక్షణ శాఖా మంత్రి శ్రీ చ్యవన్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇటీవల భారతదేశమునకు పాకిస్తాన్‌కు జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో రాన్ ఆఫ్ కచ్ ప్రదేశంలో భారత భూభాగమునకు, పాకిస్తాన్ భూభాగమునకు ఖచ్చితమైన సరిహద్దులను గుర్తించుటకు ఇది ఒక సదవకాశమని మాత్రమే గుర్తించబడింది కాని మరి ఏవిధమైన సరిహద్దు తగాదాలున్నవని కాదని ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో విశదీకరించారు. ఈ ఒప్పందము రెండు దేశములకు మంచిని సూచిస్తున్న దేకాని భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు ఏవిధముగాను భంగముకలిగించలేదని ఆయన అన్నారు.

మనదేశరక్షణశక్తిని బలపరచుటకు గాను మనదేశంలో సాంకేతిక విజ్ఞానమును ఇతర ఉన్నతస్థితిలోని దేశముల లోతులకూగునట్లు పెంపొందించవలెనని ఆశాభావమును ఆయన వెలిబుచ్చారు. ఈ ఆశయమును ఫలప్రదం చేయు ఉద్దేశములో ప్రభుత్వము అన్ని విధముల కృషిచేసి రక్షణకు కావలసిన ఆయుధసామగ్రిని తయారు చేయుస్తున్నది.

ఇనాం భూముల్ని పట్టా భూములుగా మార్చేబిల్లు

వచ్చే శాసనసభా సమావేశములో ప్రవేశ పెడుతున్నట్లు రెవిన్యూమంత్రి వెల్లడి

కొత్తగూడెం, జులై 4

ఇనాం భూముల్ని పట్టా భూములుగా మార్చేందుకు బిల్లు ఒకటి రానున్న శాసనసభా సమావేశములో ప్రవేశపెట్ట నున్నట్లు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తెలియ జేశారు.

నిన్న ఇక్కడ శ్రీరామచంద్రారెడ్డి స్థానిక రైతుల సమావేశములో ప్రసంగించారు.

ఇనాముల రద్దుబిల్లు ఆమోదింపబడిన తరువాత ఇప్పుడు కొన్ని గ్రామాలలో ఉన్నట్లు రైతులు పెట్టిన బాకీలు అంత మొందగలదని మంత్రి పేర్కొన్నారు.

ఇనాముల రద్దు బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలెక్టు కమిటీ అనేక మంది రైతులనుండి సాక్ష్యాలు సేకరించింది.

క్రాంబోడియాపై అంతర్జాతీయ సమావేశం

బ్రిటన్‌తో రష్యా కలువబోదట

మాస్కో, జులై 4

క్రాంబోడియా తాటస్థ్యాన్నిగురించి అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి బ్రిటన్‌తో కలువబోవడం లేదని రష్యా గతరాత్రి ప్రకటించింది.

బ్రిటిష్ రాయబారికి ఈఅభిప్రాయం గల ఒక పత్రాన్ని రష్యా గత బుధవారంనాడే అందజేసింది. క్రాంబోడియా ప్రతిపాదించే పరిష్కారదనల పైనా పరిశీలించడానికి క్రెమ్లిన్ సుముఖంగా ఉందనీ అంతర్జాతీయ సమావేశ ప్రతిపాదనను పూర్తిగా రష్యా నిరాకరించకపోయినా క్రాంబోడియాకు అప్రతిపాదన ఇష్టంలేకపోతే రష్యా కూడా ఆమోదించబోదని అవ్రకంలో రష్యా తెలియజేసింది. అంతర్జాతీయ సమావేశానికి రష్యా సుముఖత కనబరచినా ఇండోచైనా వ్యవహారాల్ని గురించిన 1954 జెనీవా ఒప్పందపు మిగతా రాజ్యాలు తమ అభిప్రాయాలేవని రష్యా అమెరికా నుద్దేశించి ప్రస్తావించింది. ఈసంవత్సరము ఏప్రిల్ వరకూ బ్రిటన్ కూడా అమెరికా వలెనే మౌనం పాటించిందని పేర్కొనబడింది (జెనీవా సమావేశానికి బ్రిటన్, రష్యాలు సహాధ్యక్ష రాజ్యాలు.)

200 ట్రాన్సిస్టర్ సెట్లు పట్టుబడి

బొంబాయి, జులై 4

బొంబాయి రేవులో ప్రవేశించిన డేనిష్ నౌకనుండి కస్టమ్స్ సిబ్బంది 200 ట్రాన్సిస్టర్ రేడియో సెట్లనుపట్టుకున్నారు. ఈ నౌక పర్షియన్‌గల్ఫ్ నుండి జపాన్‌కు వెళ్ళుతున్నది.

విజయవాడలో కోళ్ళ పెంపకం కేంద్రం

హైదరాబాదు, జులై 4

విజయవాడలో రు.10లక్షల కోళ్ళ పెంపకం క్షేత్రం ఏర్పరచబడుతుంది. ఈక్షేత్రానికై విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ 3.35 ఎకరాలస్థలాన్ని ముఖ్యాలంపాడులో ప్రత్యేకించింది.

శ్రీ నిజలింగప్ప విభ్రాంతి

హాస్పేటలో కూడా ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయించుకోవాలని ప్రయత్నం

బెంగుళూరు, జులై 4

బిలాయ్ ఉక్కు కర్మాగారం విశాఖపట్నంవద్ద నెలకొల్పడం మంచిదని అంగ్లో అమెరికన్ నిపుణుల బృందం నివేదికలో స్పష్టపరిచినట్లు వెల్వడిన వార్త విని మైసూరు ముఖ్య మంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప విభ్రాంతిచెందారు. ఆ నిపుణులు అలా సిఫార్సుచేయడానికి ఏమి కారణాలు పని నిదేశాయో అంటూ ఇంతకన్నఎక్కువగా కానేమీ చెప్పజాలనని శ్రీ నిజలింగప్ప అన్నారు.

దేశంలో ఇనుము, ఉక్కు అత్యధికంగా అవసరమై ఉన్నందున విదేశీ నిపుణులు సూచించిన మేరకు ఇప్పటికైన విశాఖపట్నంలోనూ, హాస్పేటలోనూ కూడా రెండు ఉక్కు కర్మాగారాలు ప్రారంభించవచ్చునని శ్రీ నిజలింగప్ప భావించారు. హాస్పేటలో కనీసం మిలియన్ టన్నుల ఉత్పత్తిశక్తిగల కర్మాగారం ఏర్పాటు చేయబడవచ్చునన్నారు.

హాస్పేటలో ఉక్కు కర్మాగారం స్థాపనకై ప్రాధాన్యం ఇవ్వాలిందిగా కేంద్రాన్ని అభ్యర్థించేందుకు శ్రీ నిజలింగప్ప త్వరలో ఢిల్లీ బయలుదేరనున్నారు.

లెబనాన్ అధికారిపై కాల్పులు

బీరుట్, జులై 4

లెబనాన్ పార్లమెంటులోని విదేశాంగ వ్యవహారాలకమిటీ అధ్యక్షుడు డా॥ అమీన్ అల్ హాఫీజ్‌ను నిన్న ఎవరో కాల్చగా తొడలో తుపాకీ గుండు దూరి గాయమైంది. ఉత్తర లెబనాన్‌లోని ట్రిపోలీలో తన ఇంటి నుండి బయటకురాగానే ఆతనిపై కాల్పులు జరిగాయి.

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్, వనపర్తి

మహబూబ్‌నగర్ జిల్లా (ఆం. ప్ర)

కమర్షియల్ ప్రాక్టీసులో 2వ సంవత్సరపు నేషనల్ డిప్లొమా కోర్సుకు 1965-66 సంవత్సరమునకు ప్రవేశమునకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

విద్యాయోగ్యతలు: యూనివర్సిటీకోర్సు చదువుటకు అర్హతతో హెచ్.ఎస్.సి/ఎస్. ఎస్. ఎల్. సి/మెట్రిక్యులేషన్ ప్యాసు. ఉన్నత యోగ్యతలు గలవారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

వయస్సు: అభ్యర్థులు 1-7-65కు 18 సంవత్సరముల లోపు 21 సం॥ పై వయస్సు కలిగియుండకూడదు. షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు 3 సం॥ గరిష్ఠ వయఃపరిమితి సడలింపుగలదు.

అన్ని వివరములతో దరఖాస్తు ఫారములు రు. 2-25 పోస్టుద్వారా లేక రు. 2-00, ఆఫీసు కౌంటర్‌లో చెల్లించి దిగువ సంతకం చేసిన వారి నుండి పొందవచ్చును. ప్రవేశానికి దరఖాస్తులు పొందే ఆఖరు తేది: 26-7-1965 కాలురు, బాలికలు దరఖాస్తు చేయవచ్చును.

సవరణ

తెలంగాణ ప్రాంతంలో 28-6-1965 న జరిపిన మల్టీపర్పస్ పరీక్షకు హాజరయిన విద్యార్థులకు మాత్రమే ఎల్. సి ఇ. ఎల్. ఎమ్. ఇ ఎల్. ఇ. ఇ. పోయె సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 3 సం॥ డిప్లొమా కోర్సులలో ప్రవేశముకొరకు దరఖాస్తులు స్వీకరించే ఆఖరుతేదిని 26-7-65 వరకు పొడిగించనైనది.

ప్రిన్సిపాల్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేదీ: 3-7-1965

ఈ దిగువ పనుల నిమిత్తం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నమోదైఉన్న కంట్రాక్టరులనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. కమీషనరుపేరిట టెండర్లు యీ దిగువ సంతకంచేసిన అధికారి కార్యాలయానికి 15-7-1965 నాటి సాయంత్రం 4 గంటలలోగా చేరవలసివుంటుంది. అదేరోజు సాయంత్రం 4-30 లకు టెండర్లు విప్పుతారు. టెండరుఫారాలలోనే 18-7-65 లోగా సిటీ ఇంజనీరుకు వ్రాతపూర్వకమైన దరఖాస్తు పెట్టుకోవాలి.

టెండర్లు స్పష్టంగా విడివిడిగా వ్రాయబడాలి. అతికక్కువ టెండరునే మున్సిపల్ కమీషనర్ ఆమోదించాలని నిబంధనేమీలేదు. ఎం. సి. హెచ్. బ్రెజరీ సెక్షన్‌నుండి టెండరు షెడ్యూలు పొందవచ్చును. టెండరుతోపాటు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జతపరచాలి.

వ. నం.	పని వివరాలు	ఎస్టిమేట్ అంచనా మొత్తం	2½ శాతం ధరావతు పైకం	పూర్తిచేయ వలసిన గడువు
1.	మల్కాపూర్ నుండి ఆసిఫ్‌నగర్ వరకు 6 అంగుళాల మెటల్, బి. టి.తో ఆస్ఫాల్టురోడ్డు నిర్మాణం. (ఎ,బి,సితరగతి కంట్రాక్టర్లు మాత్రమే.)	28,500/-	718/-	4 నెలలు
2.	గుల్‌బాగ్‌లో యాప్‌కమల్ పాపు నుండి గుజరాతి విద్యామందిర్ వరకు సి. సి. రోడ్ నిర్మాణం. (ఎ, బి, సి తరగతి కంట్రాక్టర్లు మాత్రమే)	28,000/-	700/-	,,
3.	రహీంపురాలో ఇంటి నెం. 24 నుండి 1వ సి. ఇ. బి. క్వార్టర్స్ వరకు సి. సి. రోడ్డు నిర్మాణం. (ఎ, బి, సి తరగతి కంట్రాక్టర్లు మాత్రమే)	17,440/-	436/-	,,
4.	ఈదిబజార్‌లో యింటి నెంబరు 18-7-694 వద్ద రిటెయినింగ్ వాల్ నిర్మాణం.	18,000/-	825/-	3 నెలలు
5.	ఆసిఫ్‌నగర్, చాలార్‌నగర్‌లో ఇంటి నెం. 12-1-482 నుండి 818 వరకు సి.సి రోడ్ నిర్మాణం.	12,000/-	300/-	,,
6.	మంగల్‌హాట్, బీర్బన్‌బాగ్‌లో ఇంటి నెం 14-11-840 నుండి 884 వరకు సి.సి రోడ్ నిర్మాణం.	10,710/-	268/-	,,
7.	బడేలిపా అడ్డా నుండి హుసేని మొహల్లా వైపు సి. సి. రోడ్ నిర్మాణం.	10,000/-	250/-	,,
8.	అమ్‌లాపూర్‌లో ఇంటి నెంబరు 18-5-145 నుండి 187 వరకు సి. సి. రోడ్ నిర్మాణం.	8,000/-	200/-	,,
9.	మంగల్‌హాట్, బీర్బన్‌బాగ్‌లో ఇంటి నెం. 14-11-915 నుండి 934 వరకు సి.సి రోడ్ నిర్మాణం.	7,245/-	181/-	,,
10.	బేగంబజార్‌లో ఇంటి నెంబరు 15-8-88 నుండి 548 వరకు పాబాద్‌రాయి పరుచుట.	6,800/-	169/-	2 నెలలు
11.	బేగంబజార్ కపాల్ సందులో పాబాద్‌రాయి పరుచుట.	6,170/-	154/-	,,
12.	సిద్దంబర్ బజార్‌లో పాబాద్ రాయి పరుచుట.	5,340/-	135/-	,,
13.	భగ్‌వాన్ గంజ్‌లో పాబాద్ రాయి పరుచుట.	5,050/-	126/-	,,
14.	పాత మల్లేపల్లి ఆసిఫ్‌నగర్‌లో ఫీల్ ఖానానుండి స్కూల్ వరకు కంకరరోడ్ నిర్మాణం.	4,900/-	123/-	,,
15.	అఫ్‌జల్‌గంజ్ టాక్సీ స్టాండ్‌లో ఇంటి నెంబరు 15-8-685 వద్ద ఆస్ఫాల్టు కార్పెట్ పరుచుట.	3,570/-	89/-	,,

డి. గోపాల్‌రెడ్డి, బి. ఇ.

ఇటి ఇంజనీర్, ఎం. సి. హెచ్.



హైదరాబాద్-ఎ

మంగళవారం జులై 6

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 పై సత్యనారాయణ: సితార్, 7-45 సితార్ వదన్, 8-00 అం-వా, 8-15 విజయవాడవలె, 8-30 విజయవాడవలె.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పనితాపాణి, 1-30 వాద్యగోష్ఠి నిలయవిద్యాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 రవికంకర్: సితార్, 2-30 హైస్కూళ్ళకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుశాంతము, 6-20 హైదరాబాదు లిపి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ లిపి వలె, 7-45 రేడియో వార్తా వాహిని, 8-00 మీరు కోరిన పాటలు, 8-30 యూనివర్సిటీలకు, 8-50 విరామసంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గానమాధురి, 10-00 పై. సత్యనారాయణ: సితార్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 నందుల శ్రీరామమూర్తి, 2-30 హైదరాబాద్ ఎ వలె.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 జానపద గేయాలు, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 అభిజ్ఞుల అభిప్రాయం, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 నందుల శ్రీరామమూర్తి, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్. సి

246.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 ఆర్. వి. గుడిపాల్: సితార్, 8-00 అం-వా, 8-15 ప్రాంజలి, 8-30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-45 ఉన్నతపాఠశాలలకు, 12-05 క్లారినెట్ నిలయవిద్యాంసుడు, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12 30 కార్మికుల కార్యక్రమము, 1-00 పనితాపాణి, 1-30 గానసుధ, 1-40 హిం-వా, 1-50 తె-వా

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుశాంతము, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 ఫిల్మ్‌సంగీతం, 7-45 రేడియోవార్తా వాహిని, 8-00 ఉభయ కుశలోపరి, 8-15 లలిత సంగీతము, 8-30 విశ్వవిద్యాలయాలకు, 8-50 విరామ సంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం, 9-30 రామనీసమాన మెవరు త్యాగరాజకృతులతో కూర్చిన సంగీత రూపకము రచన: ఎస్. ఎస్. రాజశేఖరం, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

ప్రఖ్యాతి కాంచిన ప్రపంచ న్యాయ స్థానం

కన్నుల పండువగా, మనోహరమైన ఆ వచ్చని పుష్పాల్లో నుంచి లోని కడుగిడగానే ప్రశాంతత ఒలకబోస్తూ కనిపించే ఆ భవనం అంత అందమయినది కాకపోవచ్చును. కాని ఎంతో విలువైనదీ ముఖ్యమైనదీ.

ప్రపంచానికి న్యాయాన్ని తద్వారా ధర్మాన్ని శాంతిని ప్రసాదించే ఆ భవనం ప్రపంచంలో కెల్లా పెద్ద న్యాయస్థానం. ప్రశాంతతనుచిలకరిస్తూ యాత్రికులను విశేషంగా ఆకర్షించే ఆ భవనం మీద "న్యాయ సూర్యుడు శాంతి మా మీద ప్రసరించుగాక" అని వుంటుంది.

అంతర్జాతీయంగా అసన్యమైన పేరు ప్రఖ్యాతులు గడించిన యీ న్యాయ స్థానాన్ని చూచి హాలెండ్ సైతం గర్విస్తూ వుంటుంది. దఱనుకు పైగా ప్రతి సంవత్సరం ఫిర్యాదులు విచారణకు వస్తూవుంటాయి. ఈ కేసులను న్యాయవాదులు న్యాయమూర్తులు ఎలా నడిపేదీ ఎవరైనా చూడవచ్చును. ఎలాంటి అభ్యంతరాలూ లేవు. పైగా వివిధ దేశాలకు చెందిన 15 మంది న్యాయమూర్తులు ఆ కోర్టు వరండాల్లో గంభీర ముఖదతో నడయాడే దృశ్యం ఎంతో రమ్యంగాను గౌరవనీయం గాను వుంటుంది.

"శాంతిభవనం"గా పేరొందిన యీ సంస్థ చరిత్ర యిదే శతాబ్దంతో ప్రారంభం అవుతుంది. 1899లో ఒక మారు అప్పటి రాణి విల్హెల్మినా శాంతి సభ నొకదానిని జరిపించింది. ఇదే సమావేశానికి హాజరయిన అమెరికను కోటీశ్వరుడు ఏండూగ్రి కార్నెగ్ 15 లక్షల డాలర్లను ఉదారంగా విరాళమిచ్చాడు. శాశ్వతంగా ఏదైనా న్యాయస్థానాన్ని నిర్మించేందుకు అవసరమయిన భవనానికి అయే ఖర్చుకుగాను ఈ డబ్బును ఆయన విరాళంగా ఇచ్చాడు. నెదర్లాండ్స్ ప్రభుత్వం భూప్రదేశాన్ని విరాళమిచ్చి అక్కడే అందమైన పుష్పోద్యానవనాలను కూడా ఏర్పాటు చేయటానికి సమ్మతం తెలిపింది. "రాజుగారు తలచుకొంటే దెబ్బలకు కొదవా? ఏర్పాట్లన్నీ వెంట వెంటనే పూర్తి కాసాగాయి. ఫ్రెంచి వాస్తుశాస్త్ర నిపుణుడు కార్డోనిర్‌ను రప్పించి 1907లో ద్వితీయ శాంతి సభకు విచ్చేసిన ప్రతినిధుల సమక్షంలో శంకుస్థాపన మహోత్సవం జరిపించారు. 1913లో నిర్మాణపు పని పూర్తయింది. డచ్ రాజవంశపు పెద్దల సమక్షంలో 1913 లో ఆగస్టు 28న ఘనముగా ప్రారంభోత్సవం చేయటం జరిగింది.

ఇందులో ఎన్నో ఆకర్షణలున్నాయి. భవనం లోపలి భాగం చూస్తూంటే ఇదొక కళాభవనమా లేక కళాఖండాలా! పదర్శనమా అనిపించేలా వుంటుంది. బెల్జియం నుంచి వచ్చిన కంచు తలుపులు ఇటలీ పాలరాయి హంగేరియను అలంకార వస్తువులు ఫ్రాన్సు టేబులు బ్రిటనునుంచి అద్దాల కిటికీలు పోర్చుగల్‌నుంచి పాలరాతి విగ్రహం జెన్మార్కు పూలకుండీ స్విట్జర్లాండు గోడగడియారం యీ విధంగా అన్ని దేశాలనుంచి అన్ని రకాల వస్తువులు వచ్చాయి. అంటే శాంతి సాధనకు ప్రపంచంలోని దేశాలన్నీ ముందుకు వచ్చాయన్నమాట,

అంతర్జాతీయ న్యాయస్థానానికొక ప్రత్యేకత వున్నది. రెండవ ప్రపంచయుద్ధం రావటం జర్మనీలో కూడా కొన్ని ముఖ్యమైన చోట్ల అక్కడక్కడ బాంబులు పడటం జరిగింది. ఈ భవనానికి సమీపంలో బాంబులు పడినా ఇది మాత్రం చెక్కు చెదరలేదు. రెండవదయిన మధ్యవర్తిత్వపు న్యాయస్థానం అక్కడేవున్న భవనాల్లో ఒక దానిలో వున్నది. 1911 లో మొదటిసారిగా యీ సంస్థ ఏర్పడింది. ఈ కోర్టులు న్యాయం చెప్పే మధ్యవర్తిత్వాన్ని ఏర్పరుస్తాడు. తరువాత ఫిర్యాదు పెద్దదిగాకుండా పోతుంది. ప్రతి వేసంగి సెలవుల్లో అకాడమీ ఆఫ్ ఇంటర్నేషనల్ లా వారు ఏర్పాటు చేసే ప్రత్యేక శిక్షణ తరగతులు ఎంతో ప్రాధాన్యమును వహించివున్నాయి. సంస్థా పకుడయిన కార్నెగి పేరుతోనే ప్రారంభమయిన గ్రంథాలయం నాలుగవ ప్రధానాంశం. ఇంటర్నేషనల్ లాకు సంబంధించినవి ఎన్నో విలువైన పుస్తకాలున్నాయి కూడ. ఇవి రెండున్నర లక్షలకు పైగా వుంటాయని అంచనా. రకరకాల అంశాలకు చెందినవి, ప్రపంచ స్థాయిలో ఉత్తమోత్తంగా పరిగణింపబడినవి ఇందులో వుంటాయి.

ప్రపంచ న్యాయస్థానం స్వరూపంగా స్థూలంగా ఇది ఇక్కడ జరిగే న్యాయ నిర్వహణ ధర్మనిరతులే యీ సంస్థకు ఇంతటి కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించి పెట్టాయి, అందుకే నెదర్లాండ్సుకు ప్రపంచంలో ప్రత్యేక స్థానం వున్నది.

వాస్తవిక దృక్పథంనుంచి ఆలోచిస్తే యీ శాంతి భవనంలో నాలుగు అంతరు విభాగాలున్నాయి మొదటిది అంతర్జాతీయ న్యాయస్థానం రెండు మధ్యవర్తిత్వపు శాశ్వత న్యాయస్థానం మూడు అకాడమీ ఆఫ్ ఇంటర్నేషనలులా నాలుగు లైబ్రరీ ఆఫ్ ఇంటర్నేషనల్‌లా ఇందులోని నాలుగు అంశాలు చేరటంవల్లనే ఈ అంతర్జాతీయ న్యాయస్థానం ఇంతగా వేరు ప్రఖ్యాతులను గడించుకొన్నది.

సులభంగా, త్వరగా పాఠంనేర్పే యంత్రం!

లండన్, జూలై 4

విద్యాబోధనకు బ్రిటన్‌సంస్థ ఒకటి తయారుచేసిన యంత్రం వేళ్ళతో పని చేయించడానికి వీలయినట్టి ఒక యంత్రంగా ప్రసిద్ధిచెందినది. ఇట్టి యంత్రాలన్నింటిలోనూ దీంతో దే తక్కువ.

ఈ యంత్రాన్ని ఉపయోగించడం చాలా సులభం. ప్రారంభ పరీక్షలలో తప్పులను ఏ విధంగా సరిదిద్దుకొనవలసినదీ ట్రాన్సిస్టరు శబ్దవిస్తరణ పరికరద్వారా టైపిస్టులకూ, క్లిన్నర్లకూ తెలియజేస్తారు. మామూలు విద్యాబోధనకు మాత్రమేకాక పరిశ్రమలలో శిక్షణకూ, వైద్య, మనస్తత్వపరిశోధనలకూ కూడా దీనిని ఉపయోగించవచ్చు పాఠంఅర్థమైతే "అయినది" అనీ అర్థం కాకపోతే కాలేదు అనీ మాత్రమే చెప్పాలి విద్యార్థి. "అయినది" అని విద్యార్థి చెపితే తరువాతి దశకుపోతుందియంత్రం. కాలేదు అని చెపితే వివరణను ఇంకా స్పష్టంగా చెపుతుంది యంత్రం.

వ్యవసాయ శాఖ ఉద్యోగుల శిక్షణ కేంద్రం

లండన్, జూలై 4

వ్యవసాయ సలహాశాఖ ఉద్యోగుల సౌకర్యానికి దక్షిణ ఇంగ్లండు, కిడింగ్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటయ్యే శిక్షణకేంద్రంలో వర్ధమాన దేశాల అభ్యర్థులకోసం కొన్ని స్థానాలను ఏర్పాటుచేస్తారు.

ఈ కేంద్రం అక్టోబరులో ప్రారంభమవుతుంది. శిక్షణ సంవత్సర కాలం ఇస్తారు. శిక్షణపొందేవారికివ్యవసాయ విస్తరణ కార్యక్రమాలలో డిప్లొమా ఇస్తారు. కక్షకుల సలహా శాఖలో పని చేసే ఉద్యోగులకు అవసరమయ్యే సాంకేతిక అంశాలనూ ఇతర అంశాలనూ నేర్పుతారు. పరిశోధన మనస్తత్వశాస్త్రం, గ్రామీణ సాంఘిక శాస్త్రం విస్తరణ కార్యక్రమాలలో విద్యాలక్ష్యాలవంటి వాటిని పరిచయం చేస్తారు.

శ్రీ మహాంకాళి మాతేశ్వరి ఉత్సవ కమిటీ

హైదరాబాద్, జూలై 4

లాలీ దర్వాజాలోని శ్రీసిద్ధేశ్వస్వామి భవనములో శ్రీఎ ధరంపాల్ (ఎం.సి) అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ క్రింద సుచారించబడిన వారిని,మాతేశ్వరి ఉత్సవ కమిటీగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు:

శ్రీ ఎం. ఏ. రశీద్, ఎ. ధరంపాల్ (పోషకులు), వై. లింగారెడ్డి (అధ్యక్షులు), సిద్ధంస్వామి, ఎం.సత్యనారాయణ (ఉపాధ్యక్షులు), ఆర్. ధనంజయ (ప్రధాన కార్యదర్శి), హరిశంకర్ (కార్యదర్శి) కె. లక్ష్మి నర్సయ్య (సహాయ కార్యదర్శి), ఎస్. జ్ఞానేశ్వర్, ఎ. అశోక్, (కోశాధ్యక్షులు).

నేడే 4వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం:

రష్యాలో చలనచిత్ర పరిశ్రమ విశేషాలు

మాస్కో, జూలై 4

సోవియట్ యూనియన్‌లో 41 ఫీలిం స్టూడియోలున్నాయి. 1964లో అవి 162 ఫీచరు చిత్రాలను విడుదల చేశాయి. (ఇవి 1963 కంటె 29 ఎక్కువ) అదేసంవత్సరములో సైన్సు డాక్యుమెంటరీ, విద్యాబోధనచిత్రాలు 806 విడుదల చేయబడ్డాయి. (యీ సంఖ్య కూడ 1963 సంఖ్య కంటే 25 ఎక్కువ) ఇవిగాక 1,372 న్యూస్ రీల్సుకూడా విడుదల చేయబడ్డాయి. రేపటినుండి 20 వ తేదీ వరకూ మాస్కోలో జరుగనున్న బాల్టిక అంతర్జాతీయ చలన చిత్రోత్సవము సందర్భముగా టాస్ వార్తాసంస్థ ఈ వివరాల్ని అందజేస్తున్నది.

సోవియట్ యూనియన్‌లో మొత్తం 1లక్ష 88వేల ప్రొజెక్టర్లున్నాయి. (1963లో 1లక్ష 81వేలు మాత్రమే వుండేవి) వాటిలో 21,284 ప్రొజెక్టర్లు పట్టణాలలోనూ, 1లక్ష 17వేల 100 ప్రొజెక్టర్లు గ్రామీణ ప్రాంతాలలోనూ వున్నాయి. ఇప్పుడు అదేశంలో 7వేల వైడ్ స్క్రీన్ ప్రొజెక్టర్లు 51 వైడ్ ఫేమ్ సినిమాలు వున్నాయి.

1964లో సోవియట్ జనాభాలో సగటున ప్రతి వ్యక్తి సాలుకి 18సార్లు సినిమా చూశాడు. (1963లో ఇది 17) ఈసంఖ్య అమెరికాలో 12, బ్రిటన్, ఫ్రాన్సులలో 8మాత్రమే.

1960లో మొత్తం అన్ని రకాల చిత్రాల ఫింటులు నిడివి 647కోట్ల 90లక్షల మీటర్లు వుండగా, 1964లో అది 800కోట్ల 40లక్షల మీటర్లుంది. 1965లో దానిని 900కోట్ల మీటర్లకు పెంచాలని పథకం వేయబడింది.

1964లో అఖిల యూనియన్ చలనచిత్ర సంస్థలో 41మంది ఫిలిం డైరెక్టర్లు, 87 కెమేరామెన్, పట్టభద్రులయారు, వారంతా ఇప్పుడు వివిధ స్టూడియోలలో పనిచేస్తున్నారు. 1966వాటికి ఫిలిం ప్రొజెక్టర్ల సంఖ్యను 14200లకు పెంచడానికి పథకం వేయబడింది. ఆసంవత్సరములో సినిమా ప్రేక్షకుల సంఖ్య 440కోట్లు వుంటుందని అంచనా వేయబడుతోంది. జనాభాలో సగటున ఒకవ్యక్తి సాలుకి 19సార్లు సినిమా చూస్తాడు, 1965లో కొత్త సోవియట్ ఫీచరు చిత్రాలైతేనేమి, విదేశీ చిత్రాలైతేనేమి మొత్తం 200 లక్షల తక్కువ లేకుండా ప్రదర్శింపబడతాయి.

సోవియట్ సినిమాలలో సమకాలీన పరిస్థితుల చిత్రీకరణను గురించిన ఒక వ్యాసంలో గతాన్ని ప్రతిఫలింపజేసే కళలకు మనం ఎంత ప్రేమించినా, వాటికి ఎంత విలువనిచ్చినా మన సమకాలీన సంఘటనలను, వ్యక్తులను చిత్రించేవే మనలను ఎక్కువ కదలిస్తాయని టాస్ పేర్కొన్నది.

గ్రిబొయేడోవ్ రచించిన "చమత్కారం తెచ్చిన దుఃఖం" అనే హాస్య గ్రంథంలోని దక్‌స్కీఖముసోవ్ అనే పాత్రలు లేకుండా గత శతాబ్దపు మాస్కో నగరాన్ని గురించి మనం వూహించలేము. అలాగే పుష్కిన్ చిత్రించిన ఒనెగిన్ లేకుండా 1820 నాటి సెయింట్ పీటర్స్‌బర్గునగరాన్ని గాని గాంచరోవ్ రచించిన నవలలోని ఒబ్‌లొమోవ్ పాత్రి లేకుండా 19వ శతాబ్దపు మధ్యకాలంలోని రష్యన్ పెద్ద మనుష్యులను గురించిగాని వూహించలేము.

సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తించటములో పేరుగాంచిన సోవియట్ కళాకారులు, సినీకళాకారులతో సహా, సమకాలీనకథావస్తువులను తీసుకొని వాటిపై చిత్రాలను తయారు చేయడం, ప్రజలపై సంఘటనల ప్రభావము పడేటట్లు చేయడం, సమాజములోని ప్రత్యేకలక్షణాలను ఎత్తిచూపడము నేటి ధోరణులకు విలువలు కట్టడము, క్రియాత్మకమైన వాటినిప్రోత్సహించడం, వ్యతిరేకమైనవాటిని నిరోధించడం అనేవి తమ కర్తవ్యంగానూ, ప్రత్యేక హక్కుగాను భావిస్తున్నట్టు తెలుపబడింది.

సమకాలీన జీవితాన్ని చిత్రించిన చాలా సోవియట్ చలనచిత్రాలు, అయిదు, పది, ఇరవై యేళ్ళ క్రితము నిర్మింపబడిన వైనప్పటికీ కూడ, పాత బడలేదనికూడా పేర్కొనబడింది.

సమకాలీన విషయాలను చిత్రించిన సోవియట్ చలన చిత్రాలు ఇటీవలి సంవత్సరాలలో చాలా వచ్చాయి. సోవియట్ చలన చిత్రాలలోని కథానాయకులు గుడ్డి అదృష్టానికి గురి అయ్యేనిస్సహాయులుకారు. కూరులు కారు. స్వార్థ పరులు కారు. వారు సమరస స్వభావులు. నిర్మాణ కృషిలో నిమగ్నులై వుంటారు. నిజమయిన మానవతకు ప్రతిరూపాలుగా వుంటారు. దానికోసం పోరాడుతారు అని టాస్ విడుదలచేసిన అధ్యాయంలో వివరించారు.

కొన్ని పాత్రల పరిచయం

"కొమ్మిది రోజులు" అనేచిత్రంలో గుసేవ్ అనే వైద్యుని పాత్రను తీసుకోండి. గుసేవ్ సమత గలవాడు. తనను గురించి గొప్పలు చెప్పకోడు. చమత్కారి అతడు,స్వతంత్రభావాలు గల ఒక ఆధునికయువకుడు. తనతోటి వారిని గురించి ఎక్కువ ఆలోచిస్తూ వుంటాడు. ఈ ప్రపంచములో జరిగే పాటిపట్ల బాధ్యత కలిగి వుండాలనే భావం, మహోన్నతమైన కర్తవ్య పాలన, అసాధారణమైన ప్రయోజనం ఇవే అతనిలో అత్యంత స్పష్టంగా కనబడే లక్షణాలు. కర్తవ్యానికీ, సౌభ్రాతృత్వానికీ గల పరస్పర సంబంధమే అచిత్రపు కథావస్తువు గుసేవ్ పాత్రను చిత్రించడంలో అలెగ్జీ బతలోవ్, ఒకయోధుని కుండే ధైర్యానికి, దృఢమైన నైతిక శక్తికి మేళవింపుకుండే సాహసానికి, స్వప్న విషయాలను వదలి ముఖ్యమైన వాటిని గురించే ఆలోచించు సామర్థ్యానికి యెక్కువ ప్రాధాన్యమునిచ్చారు. ఆ పాత్ర పూర్తిగా సహజమైనదిగాను పవనిచేసినా మనస్ఫూర్తిగా చేసేదిగాను వుండేలాగా సృష్టించారు.

సినిమా ప్రేక్షకులు మమకారంతో యెక్కువ కాలము జ్ఞాపకము వుంచుకునే మరో పాత్ర, "మార్గమధ్యంలో జరిగిన యుద్ధము" అనే చిత్రంలోని బఖరేవ్ పాత్ర. మైఖేల్ ఉలియన్‌వో ఆ పాత్రను నటించారు. ఇది కూడా ప్రయోజనాత్మకంగా చిత్రించబడిన ఒక సమకాలీన పాత్రయే అచిత్ర దర్శకుడైన వ్లాడిమిర్ జెసోవ్ ఒక ఇంజనీరు అదికారి అయిన వ్యక్తిని అనేక కోణాలనుంచి మనకు చూపుతాడు. గాలిసాని కోలయేవా రచించిన నవల ఆధారంగా ఆ చిత్రం నిర్మింపబడింది. ఆ నవలలో వున్న మనస్తత్వపు లోతులన్నీ చిత్రంలో చూపబడ్డాయి. ప్రస్తుత కాలానికి నేటి మన జీవితాన్ని సుఖదుఃఖాలను ఆ చిత్రం చూపుతుంది. ఆ కథలో బఖరేవుకు వ్యతిరేకి అయిన పాల్గనులాంటి మనుష్యులను కూడా మనం ఎరుగుదుం. ఆ పాత్రలు ఆగ్రంథ రచయిత్రి ఊహా ప్రపంచం నుండి వూడిపడినవి కావు. వాస్తవమైనవి.

యూరి యెగోరోవ్ దైరెక్టు చేసిన ఒక సామాన్యమైన కథ అనే చిత్రం కూడా నేటి కాలానికి సంబంధించినదే. అందులో కథానాయకి ఒక సామాన్యపు రష్యను రైతు స్త్రీ అలెగ్జాండ్రా పోకపోవా అనే ఆ పాత్రను పొన్నా మోర్దియుకోవా ఎంతో చక్కగా నిర్వహించింది తన చుట్టూ వున్న వారి క్షేమం కోసం అంకితమైన ఒక వాస్తవిక స్త్రీ పాత్ర అది. ఆమె జీవితం ఆనంద దాయకమైనది కాదు. భర్త చనిపోయాడు, కాను ఒంటరిది అయినప్పటికి ఆమె ఎల్లప్పుడూ ఏదో ఒక పనిలో నిమగ్నమై తన వ్యక్తిగత దుఃఖాన్ని మరచిపోయేది. ఉదయాన్నే లేవడం పొలానికి వెళ్ళడం అనేక అత్యవసర వ్యవహారాలను చూడటం తనయిల్లు చక్కబెట్టుకోవడం ఇతరులకు సహాయపడటం స్వార్థ రహితంగా వారికి తోడ్పడటం అదే ఆమెకు నిజమైన ఆనందం.

వర్తమాన సోవియట్ చలనచిత్రాలు బహు రూపాలలో వుంటున్నాయి. కొన్ని ఆనందంగా వుంటాయి. పెల్లుబికే ఉత్సాహంతో నిండి వుంటాయి. కొన్ని సీరియస్‌గా వుంటాయి. సమస్యల లోతులను చూపుతాయి. మరికొన్ని కవితా ధోరణిలో వుంటాయి. కాని అన్నీ కూడా ప్రతిభావంతమైనవిగానూ, భావార్థక మయినవిగానూ వుంటాయి. సందేహోత్కులను మానవాతీతుల మనుకునే వారిని కూడ్యవాదులను నిరుత్సాహ పరుతలనూ పట్టి కబురు చెప్పేవారినీ సోవియటు సినిమాకళ వ్యతిరేకిస్తుంది. జీవితంలో విశ్వాసం వున్నవారిని సమరసభావంగల వారినీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. కళ ఆనంద దాయకమైనదిగా వుండాలి లక్షలాది ప్రజలకు ఉత్తేజకలిగించాలి. అది వారి భావాలను తెలియజేయాలి. వారిని ఉన్నత స్థాయికి తీసుకుపోవాలి. వారి విజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి అని సోవియటు చలనచిత్ర పరిశ్రమ తన లక్ష్యాలను స్పష్టీకరిస్తున్నదని టాస్ విడుదల చేసిన ఒక వ్యాసములో విపులీకరించబడింది.

అతివాద కమ్యూనిస్టు శ్రీ వెంకటేశ్వరరావు పట్టుబడి

హైదరాబాద్, జూలై 4

ఎనిమిది మాసాలనుండి పోలీసులకు పట్టుబడకుండా ఉన్న అతివాదకమ్యూనిస్టు శ్రీవెంకటేశ్వరరావును మొన్న రాత్రిపదిగంటలకు సికింద్రాబాద్‌లోని రాణిగంజ్‌లో పోలీసులుపట్టుకున్నారు. బోనగిరి డివిజన్ ఎస్. ఐ. రాజులు కైదీస్ ప్రకాంచి పోలీసుసబ్‌ఇన్స్పెక్టరు ప్రతాపరెడ్డి వీరిని అరెస్టుచేశారు. వల్లగొండ జైలుకు వీరు పంపబడినటులు తెలుస్తున్నది. వెలదండ గ్రామములో సీతారామయ్య అను అతివాదకమ్యూనిస్టునుకూడా పోలీసులు మొన్న అరెస్టు చేశారు.

కల్తీ వ్యాపారస్తులకు జరిమానాలు

హైదరాబాదు, జూలై 4

ఆహారధాన్యాలను కల్తీచేసి అమ్మిన నేరాలకు గాను ఇటీవలగా ఏడుగురు వ్యాపారస్తుల్ని కోర్టులో విచారించి శిక్షించారు.

మ్యాసల్లకుంటలోని శ్రీ సి. శంకరయ్య అనువానికి రివ సిటీ మేజిస్ట్రేటు కల్తీచేసిన డాల్డా వనస్పతి వాడినందుకు రు. 125 జరిమానా విధించారు. చాంపల్లిలోని శ్రీ సజ్జన్ ధంజన్ అనువానికి కల్తీ బస్కీం అమ్మినందుకు రు-125 జరిమానా వేశారు.

ఖయిర్తాబాద్‌లోని అబ్దుల్ రహమాన్, చరణ్‌సింగ్ అను వారలకు కల్తీ బస్కీం అమ్మిన నేరానికే మూడో సిటీ మేజిస్ట్రేటు రెండొక వంద జరిమాన విధించారు. ఎర్రమంజిల్‌లోని గంగాజీ అను వ్యాపారికి నీళ్ళపాలు అమ్మినందుకు రు. 250 జరిమానా వేశారు.

ఉస్మాన్‌గంజులోని కిరానా స్టోర్సులో గుమాస్తాగా ఉంటున్న చాగన్‌లాల్ అనువానికి కల్తీ కొబ్బరినూనె అమ్మినందుకు రు. 100 జరిమానా విధించారు.

గర్భప్రసావాన్ని చట్టబద్ధం చేయడానికి శ్రీమురార్జీప్రాతికూల్యం

బొంబాయి, జూలై 4

దేశములో జనాభాను తగ్గించుటకు గర్భప్రసావాన్ని చట్టబద్ధం కావించాలన్న ఉద్దేశముతో తాను ఎన్నటికీ ఏకీభవిస్తానని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు

బ్రాన్సియర్ వాణిజ్య మండలివారు ఏర్పాటుచేసిన ఒక సమావేశములో ప్రశ్నలకుజవాబిస్తూ గర్భప్రసావం చట్టబద్ధం కావించబడితే మాత్రం మానవ సమాజ నాశనమునకే అది దారితీస్తుందని తన నిశ్చితాభిప్రాయమును శ్రీ మురార్జీ వెలిబుచ్చారు

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా గత మాసములో ఇచ్చట ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ గర్భప్రసావాన్ని చట్టబద్ధముచేసిన కాగుండునను అభిప్రాయము వెలిబుచ్చుతూ ఉక్కు పారిశ్రామిక యంత్రముల ఉత్పత్త్యాభివృద్ధికంటె జనాభా పెరుగుదలను అరికట్టుట చాల ముఖ్యమైన సమస్యఅన్న అంశం పాఠకులకు తెలిసినదే

శ్రీ చాగ్లా పేర్కొన్నట్లు గర్భప్రసావాన్ని చట్టబద్ధము చేస్తే శాంతి భద్రతలకు భంగము కలిగించు దౌష్కార్యములను, నేరాలను ఎందుకు చట్టబద్ధము చేయరాదని శ్రీ మురార్జి సవాలుచేశారు. మన దేశములో చాలినంతఉత్పత్తి లేనందున మనకు జనాభా పెరుగుదల భారముగా యున్నదికాని ఉత్పత్తి ఎక్కువైనప్పుడు ఈ జనాభా పెరుగదలే మనకొక గొప్పసంపత్తి అవుతుందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రములతో పోల్చి చూసినాటి కంటే కేంద్రం బలహీనముగా ఉన్నదను అభిప్రాయముతో తాను ఏకీభవించనని, కేంద్ర అధికారుల రాష్ట్రముల అభిప్రాయములతో కొన్ని విషయములలో ఏకీభవించినంత మాత్రాన బలహీనతకు నిదర్శనం కాదనీ ఎన్నటికైనను కేంద్రము రాష్ట్రములన్నిటికి ప్రతినిధి యను విషయమును మరచిపోరాదని ఆయన అన్నారు.

పరిశ్రమలలో అందరికీ స్వేచ్ఛగల దను నెపముతో అన్ని పరిశ్రమలు కొద్ది మంది ధనవంతులు చేతులలో యుండుట సమంజసము కాదని ప్రభుత్వము పెట్టుబడులు పెట్టు శక్తి లేని వారికి సహాయముచేసి వారికి కూడా పరిశ్రమలయందు అవకాశము లిచ్చి ప్రోత్సహించవలెనని ఇందులకు ఆర్థిక పథకములలో కొన్ని కట్టుదిట్టములు అవసరమనీ శ్రీమురార్జి అభిప్రాయపడ్డారు.

మరియొక ప్రశ్నకు జవాబిస్తూ రాణ్ ఆఫ్ కచ్ విషయములో కుదిరిన ఒప్పందము మూలముగా భారత దేశము-పాకిస్తాన్‌లమధ్య ఏర్పడిన మనస్పర్థలు కొంతవరకు సడలినవనీ ఇదే విధముగా భారత-చైనాలమధ్య కూడా మనదేశ గౌరవ ప్రతిష్టలకు భంగములేకుండా ఒక ఒప్పందం కుదిరిన బాగుండునని శ్రీ మొరార్జీ దేశాయి అభిప్రాయము వెలిబుచ్చారు.

మన దేశంలో మాట్లాడబడే భాషలు 1652

రాజ్యాంగం గుర్తించిన 14 భాషలకు చెందిన ప్రజలు 87 శాతం

న్యూఢిల్లీ, జూలై 4

1961 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారము భారతదేశపు జనాభా 439మిలియన్ల ప్రజలలో 7 శాతము ప్రజలకు మాత్రం వారి మాతృభాష శాఖ మరియొక ప్రాంతీయ భాష తెలియునని విదితమగుచున్నది.

80 మిలియన్ల ప్రజలకు రెండు భాషలు వచ్చినప్పటికీ వాస్తవముగా రెండుభాషలు చదువుట, వ్రాయుట, మాట్లాడుట చేతనయినవారు చాలా తక్కువ.

భాషా సమస్య విషయమై విద్యా కమిషను కార్యదర్శి శ్రీ కె.వి. నాయక్ జనాభాలెక్కలను పరిశీలించి చూచినచో మనదేశములోని ప్రజలకు మరియొక ప్రాంతీయభాషను నేర్పుట ఎంతకష్టమో అను విషయము తేటతెల్లమగునున్నదని ఒక నివేదికలో తెలియపరిచారు.

విద్యా కమిషను పరిశీలించుచున్న విషయములలో వివిధ దశలలో బోధనాభాషగా ప్రభాషఉపయోగపడుతున్నదని ఒక పెద్ద సమస్యగా ఎదుర్కొనుచున్నదని అయన అన్నారు.

రెండుభాషలు తెలిసినవారి లెక్కలను పరిశీలించగా మనదేశములో 11 మిలియన్లకుపైగా ఇంగ్లీషుభాష తెలిసినవారున్నారని వీరు హిందీభాష తెలిసినవారికంటే ఎక్కువఅని కాబట్టి మనదేశంలో ఇంగ్లీషుభాషనే రెండవ భాషగా ఎరిగినవారు చాలామంది ఉన్నారని శ్రీ నాయక్ అన్నారు.

హిందీ మాతృభాషగాలేని ప్రదేశములలో హిందీపరిస్థితి ఏమంత ఉత్సాహకరంగా లేదని శ్రీ నాయక్ తమ నివేదికలో తెలియపరిచారు. ఈ నివేదిక ప్రకారం హిందీ తెలిసినవారు మహారాష్ట్రలో ఎక్కువ మంది ఉన్నారు. (8.91శాతము) దీనికి కారణము మహారాష్ట్ర భాషలిపి, హిందీ భాషలిపి ఒక్కటిగా ఉండడము, ఈ రాష్ట్ర ప్రభుత్వము హిందీ భాషకు ఎక్కువ ప్రోత్సాహమివ్వడమని తెలుస్తున్నది. ఈ రాష్ట్రమునకు తరువాత హిందీభాషతెలిసినవారు పశ్చిమ బెంగాలులో 6.67శాతము, అస్సాములో 6.62శాతము, గుజరాత్‌లో 3.43 శాతము. దక్షిణాది రాష్ట్రములలో మైసూరునందు 1.28శాతము, ఆంధ్రప్రదేశ్‌లో 1.21 శాతము, కేరళ రాష్ట్రములలో 0.21శాతము, మద్రాసులో 0.20శాతము. ఒరిస్సాలో1.78 శాతము ఉన్నారు.

1961సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారము మన దేశములోని 439 మిలియన్ల ప్రజలు 1652 భాషలను మాతృభాషలుగా కలిగియున్నారని తెలుస్తున్నది. ఈ భాషలలో గ్రియర్‌సన్ భాషా సర్వేలో అగుపడని 400 మాతృభాషలు (4,26,076 మంది ప్రజల మాతృభాషలు) వర్గీకరించుటకు వీలుకాని 527 మాతృభాషలు (62,482 మంది ప్రజలు మాట్లాడు భాషలు)కూడా కలిసియున్నవని శ్రీ నాయక్ అన్నారు.

మన రాజ్యాంగ రచనలో 8 వ షెడ్యూలునందుగుర్తించిన 14భాషలు 880మిలియన్ల ప్రజలచే మాట్లాడబడుచున్నవి. వీరు మన దేశ జనాభాలో 87.శాతము. భాషాక్రమం ప్రకారం 30.4శాతము హిందీభాష 8.6శాతము తెనుగు, 7.7 శాతం బెంగాలి, 7.6 శాతం మరాటి, 7.0శాతము అరవము 5.8శాతము ఉర్దూ, 4.6శాతము గుజరాతి, 4.0శాతము కన్నడము, 3.9 శాతము మళయాళము, 3.6 శాతము ఒరియా, 2.5 శాతము పంజాబి, 1.6 శాతం అస్సామి, 0.4 శాతం కాశ్మీరి, 12.8శాతము తక్కిన భాషలు మాట్లాడుతున్నారు.

మాతృభాషకాక మరియొక ప్రాంతీయ భాష తెలిసినవారిలో చాలమంది ఆ భాషవారు నివసించు ప్రదేశములో అధికార భాషగా యుండుటవలన దానిని తెలిసికొనియుందురని తెలియుచున్నది.

హిందీ భాషను రెండవ భాషగా నేర్చుకొన్నవారిలో 50.4 శాతము మాత్రము హిందీ మాతృభాషగా యుండు రాష్ట్రములలో ఉన్నారని, హిందీ మాట్లాడని రాష్ట్రములలో చాలమంది హిందీ నేర్చుకోవడములో ఉద్దేశము ఈ భాష ప్రభుత్వమువారిచే అధికార భాషగా నిర్ణయింపబడుట వలన అని ఈ లెక్కల వలన విదితమగుచున్నది. బెంగాలీభాష తెలిసినవారిలో 49.6 శాతము పశ్చిమ బెంగాలులో ఉన్నారని తక్కినవారిలో చాలామంది చరిత్రాత్మక కారణములవల్ల అస్సాం వీరోరు, ఒరిస్సా రాష్ట్రములలో ఉన్నట్టుగా ఈ లెక్కల పరిశీలన వల్ల తెలుస్తున్నది.

నేడే చూడండి నేడే చూడండి

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!

సురేష్ పిక్చర్స్

ప్రతిజ్ఞాపాలన

దర్శకత్వం: పి.యస్.రావు ....నిర్మాత: వి.రామానాయుడు

శ్రీ శాంతారావు, రాజనాల రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి, పద్మనాభం, బాలకృష్ణ, వాణిశ్రీ, కె. వి. ఎస్. శర్మ.

కమల్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి - వరంగల్. వాణి రిలీజ్.

12 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్

అంతస్తులు

దర్శకత్వం: వి.మధుసూదనరావు...నిర్మాత: వి.రాజేంద్రప్రసాద్, B.A.,

బసంత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

8-7-65 గురువారం గొప్ప విడుదల

పడుగురు విభిన్న వ్యక్తులుగా జీవించిన రాజకుమారుని మనోహర సాహసశృంగారగాథ

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

దర్శకత్వం: జి. విశ్వనాథం. సంగీతం: కోదండపాణి.

శ్రీ శాంతారావు, రాజశ్రీ, రాజనాల, రామకృష్ణ, డా॥ ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, చదలవాడ, రాజబాబు, వాణిశ్రీ, మీనాకుమారి.

అశోక్ - హైదరాబాద్ - రాజేశ్వర్ - సికింద్రాబాద్

మ